# భగవంతుడి మహోన్నత నామములు

## (అస్మా ఎహుస్నా)

## స్మరణ, వేడుకోలుల దైవిక నియమాలు


మూలం

**మౌలానా వహిదుద్దీన్ ఖాన్**

అనువాదం

**S.M. గౌస్ మౌర్య**

# విషయ సూచిక


| | |
|---|---|
| 1. దేవుని గుణ నామములు - దేవుని మహోన్నత పేరు | 1 |
| 2. దేవుని తొంబై తొమ్మిది పేర్లు | 2 |
| 3. దేవుని పేరుతో నాస్తికత్వం | 4 |
| 4. శాస్త్రీయ అధ్యయనం | 5 |
| 5. భగవంతుని భౌతిక రూపం | 6 |
| 6. ఒక ఉదాహరణ | 9 |
| 7. దేవుని ఉత్తమ పేర్లు - భగవంతుని ఊహాత్మక నమూనా | 10 |
| 8. దేవుని ఉత్తమ పేర్లు - ఇతర మతాలు | 11 |
| 9. దైవ భావన - ఉత్తమ నామములు | 14 |
| 10. దేవుని గుణ నామములు - స్వభావ అన్వేషణకు సమాధానం | 15 |
| 11. పాయింట్ ఆఫ్ రిఫెరెన్స్ | 17 |
| 12. కొన్ని ఉదాహరణలు | 18 |
| 13. అనిర్వచనీయం కాదు | 20 |
| 14. ఉత్తమ పేర్లు - మనిషి | 21 |
| 15. మహోన్నత నామము | 21 |
| 16. ఒక వివరణ | 23 |
| 17. వేడుకోలు అంటే ఏమిటి? | 24 |
| 18. ఒక సంఘటన | 25 |
| 19. దేవుడు ఆమోదించే వేడుకోలు | 27 |
| 20. వేడుకోలు తలరాతను మారుస్తుంది | 29 |
| 21. ప్రవక్త వేడుకోలు ఉదాహరణ | 30 |
| 22. వేడుకోలు ద్వారా సామీప్యం పొందటం | 31 |

| | |
|---|---|
| 23. ఇస్మే ఆజమ్ గురించిన జ్ఞానం భగవంతునికి మాత్రమే ఉంది | 32 |
| 24. భగవంతుడికి భక్తుడికి మధ్యలో | 33 |
| 25. వేడుకోలు - సూపర్ వేడుకోలు | 34 |
| 26. ఒక సంఘటన | 34 |
| 27. రెండు ఉదాహరణలు | 37 |
| 28. ఇస్మే ఆజం (మహోన్నత నామము) ఒక సజీవ అనుభవం | 40 |
| 29 . ఒక పుణ్యాత్మురాలి గాథ | 41 |
| 30. ఒక చారిత్రక ఉదాహరణ | 41 |
| 31. వర్షం కురిసింది | 44 |
| 32. వ్యక్తిగత అనుభవాలు | 46 |
| 33. మూసా! నువ్వు అడిగిన వన్నీ నీకు ఇవ్వబడ్డాయి | 47 |
| 34. నీవు నా కోరకు ప్లే బ్యాక్ స్పీకర్ ఐపో | 49 |
| 35. ఆధునిక శైలిలో ఇస్లామిక్ లిటరేచర్ | 52 |
| 36. ఒక సంఘటన | 55 |

అనంత కరుణామయుడు అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో

## 1. దేవుని గుణ నామములు - దేవుని మహోన్నత పేరు

అల్లాహ్కు మంచి మంచి పేర్లు ఉన్నాయని ఖురాన్లోని 7: 180 లో తెలపడం జరిగింది. ఇదే విషయం ఖురాన్లో నాలుగు విభిన్న చోట్ల (7:180; 17:110; 20:8; 59:24) ఉటంకించడం జరిగింది. ఇక్కడ పేర్లు అంటే కేవలం పేర్లు కాదు, లక్షణాలు (attributes) అని అర్థం. అంటే, ఉత్తమ లక్షణాలన్నీ దేవునివే అని అర్థం.

దేవుని మొత్తం పేర్లు ఎన్ని? అనే ప్రశ్నకు ఒక హదీసులో దేవుని పేర్లు 99 అని సమాధానం ఇవ్వడం జరిగింది. కొందరు ధార్మిక పండితులు దేవుని పేర్ల సంఖ్యను మరికాస్త పెంచారు. వారి ప్రకారం దేవుని పేర్లు సంఖ్య 1000 వరకు ఉందని ఇబ్నె కసీర్, రెండవ భాగం, పేజి నెంబర్ 269 లో తెలపడం జరిగింది. అయితే, ఈ పేర్ల వ్యవహారంలో సంఖ్య అనేది ఒక అదనపు విషయం మాత్రమే. ఈ సంఖ్య మానవుడి భాష లో ఉన్న పదజాలం, పదబంధాల (vocabulary) అనుగుణంగా ఉంటుంది. మానవ భాషలోని పదాలు పరిమితమైనవి. కానీ దేవుని అస్తిత్వము అపరిమితమైనది. అందుచేత దేవుని లక్షణాలు కూడా తమ వాస్తవ రీతిలో అపరిమితమైనవి.

దేవుని పేర్లలోని 99 అనే సంఖ్య ప్రాతినిధ్యం వహించే లక్షణాలు. దీని ప్రకారం దేవుని మిగితా లక్షణాలు కూడా ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ఆ ప్రాతినిధ్య లక్షణాలలో మిళితమై ఉన్నాయి.

## 2. దేవుని తొంబై తొమ్మిది పేర్లు

విభిన్న హదీసు గ్రంథాలలో ఒక ఉల్లేఖనం పలుమార్లు పునరావృతమైంది. సహీ బుఖారి గ్రంధంలో ఆ ఉల్లేఖనం లోని వాక్యాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి

**అబూ హురైర (రజి) కథనం ప్రకారం దైవ ప్రవక్త ఈవిధంగా సెలవిచ్చారు. "అల్లాహ్కు తొంబై తొమ్మిది పేర్లు ఉన్నాయి. వందకు ఒకటి తక్కువ. వాటిని "గణించే" వ్యక్తి స్వర్గంలో ప్రవేశిస్తాడు. (సహీ బుఖారి: 2736)**

ఈ హదీసులో "ఇహ్సా (గణంచడం)" అనే పదం వాడటం జరిగింది. ఇహ్సా (గణించడం) అంటే కేవలం జపించడం కాదు, దేవుని పేర్లలోని ఆధ్యాత్మికతను అవగతపరచుకోవడం. సుప్రసిద్ధ అరబీ నిఘంటువైన అల్ మౌజముల్ వసీత్ లో ఇహ్సా అనే పదానికి "అహ్సల్ షైఅన్ అరఫ ఐ ఖదరహు (ఒక వస్తువును గణించడం అంటే దాని విలువను అన్వేషించడం)" అని వివరించడం జరిగింది.

దీని ప్రకారం ఇక్కడ "అహ్సా (గణించడం)" అనే పదానికి దేవుని పేర్లలోని మార్మికత ను అవగాహన చేసుకుంటూ లెక్కించడం అనేది సరైన అర్థం. అంతేగాని జపమాల లోని పూసలను లెక్కించుకుంటూ కూర్చోవడం కాదు.

Realization of attributes is not a lip service

అల్లాహ్ పేర్లు వాస్తవానికి దేవుని గుణాలలోని విభిన్న అంశాలను ప్రతిబింబిస్తాయి. మనిషి దేవునిపై, దైవ సృష్టితాలపై దృష్టిసారిస్తే, దేవుని విభిన్న

అంశాలు అతనికి ఎదురవుతాయి. ఆ అంశాలను అవగాహన చేసుకోవడమే వాటిపట్ల అహ్సా (గణించడం) అవుతుంది. ఈ విధంగా దేవుని మార్మికతను పొందిన వ్యక్తి నిస్సందేహంగా స్వర్గంలో ప్రవేశిస్తాడు. ఎందుకంటే స్వర్గం వాస్తవంగా భగవత్ సాక్షాత్కారానికి ప్రతిఫలం.

హదీసులో ప్రస్తావించబడిన తొంబై తొమ్మిది అనే పదం సంఖ్యాపరమైన అది కాదు, అది ఆధిక్యతను సూచిస్తుంది. ఇమామ్ రాజీ తమ తఫ్సీర్ గ్రంథంలో కొందరు పండితుల ప్రకారం అల్లాహ్కు 5000 పేర్లు ఉన్నాయని నకలు చేశారు. (తఫ్సీర్ ఇబ్నె కసీర్, 1వ భాగం, 19వ పేజి)

హదీసులో దేవుని పేర్లు తొంబై తొమ్మిది అని తెలపడం జరిగింది. ఖురాన్ ని అధ్యయనం చేయడం ద్వారా పండితులు అల్లాహచ పేర్లు అన్నింటిని ఒక్కొక్కటిగా కనిపెట్టారు. కానీ ఈ పేర్లు దేవుని అనంతమైన మహోన్నత మహిమలకు సంబంధించిన లెక్కను తెలియ చేయవు. ఈ పేర్లన్నీ వాస్తవానికి మనిషికి సంబంధించినవి.

వాస్తవం ఏమిటంటే మనుషిలో ఆరాధన భావన మేల్కొన్నప్పుడు, భగవంతుని స్పృహ మేల్కొన్నప్పుడు సహజంగానే అతనిలో విభిన్న రకాల దైవిక స్థితులు జనిస్తాయి. అటువంటి స్థితులలో దేవుని పేర్లే వల్లించడానికి తగిన పదాలు (appropriate words) అవుతాయి.

ఉదాహరణకు మనిషి 95:4 ప్రకారం అత్యుత్తమ ఆకృతికి నమూనా అయిన తన అస్తిత్వం పై యోచన చేస్తాడు. అందులోని ప్రతి అంశం అద్భుతమైన రీతిలో చివరి నమూనాగా ఉంది. అతను భూమ్యాకాశాల గురించి యోచన చేస్తే, 67:3ప్రకారం వాటిలో ఏ విధమైన అపసవ్యత కానీ, లోపం గాని కనిపించవు. ఈ ఆలోచన, ఈ పరిశీలనా మనిషిలో రోమాంచిత అనుభవం (thrilling expieriance)

కలిగిస్తుంది. ఆ సమయంలో మనిషి అసంకల్పితంగా అత్యంత రమణీయమైన ఈ అనుభవాలను వ్యక్తపరచడానికి తగిన పదాలను కలిగి ఉండాలని కోరుకుంటాడు. ఆ సమయంలో కురాన్ అతని కోరికకు అనువైన ఖచ్చితమైన "అందరికన్నా అత్యుత్తమ సృష్టికర్త అయిన అల్లాహ్ శుభకరుడు (23:14) అనే పదాలను అతనికి అందిస్తుంది.

## 3. దేవుని పేరుతో నాస్తికత్వం

దేవుని లక్షణాల ఈ సంఖ్య వాస్తవానికి నాస్తికత్వానికి ప్రతిగా తెలపడం జరిగిందని స్వయంగా ఖురాన్లోని 7:180 లో తెలపడం జరిగింది. ఈ నాస్తికత్వం లేదా అవిధేయత (%ఎవజఋఖ్ఋశీఅ%)తాత్విక రంగంలో ఎక్కువగా లభ్యమవుతుంది. తాత్వికతలో దేవుడిని ఒక గుణ రహిత అస్తిత్వం (attributeless being)గా భావించడం జరిగింది. ఈ తాత్విక భావన ప్రభావంతో హిందూయిజం లో నిరాకార దైవం (formless God) అనే విశ్వాసం కనిపిస్తుంది. సుప్రసిద్ధ జర్మన్ తత్వవేత్త ఫ్రెడ్రిక్ హెగెల్ (Friedrich Hegel) దీనిని "విశ్వాత్మా (world spirit) అనే పదాలతో వ్యక్తపరిచాడు. మరో తత్వవేత్త దీనిని "కేవలం ఒక ఊహాగాణమే (abstract idea)" అని నిర్వచించాడు.

ఈ తాత్విక భావన, కొన్ని పెద్ద మతాలలోనూ ప్రవేశించింది. ఈ భావన ప్రకారం దేవునికి ఏ విధమైన శాశ్వతమైన, ప్రత్యేకమైన అస్తిత్వం లేదు. గురుత్వాకర్షణ (gravity), కాస్మిక్ కిరణాలు (cosmic rays) మాదిరిగా దేవుడు కూడా ఒక వ్యక్తిత్వం లేని నిర్గుణ అస్తిత్వం.

ఈ తాత్విక మార్గవిహీనతలకు ప్రతి వాదనగానే ఖురాన్లో అల్లాహ్ యొక్క ఉత్తమ పేర్లను ప్రస్తావించడం జరిగింది. అంతేగాని దేవుని పేర్ల నిర్ణీత సంఖ్యను తెలపడం కోసం మట్టుకు కాదు.

తత్వశాస్త్రంలో లేదా దాని ప్రభావిత మతాలలో దైవ భావన సృష్టికర్త పరంగా చేయలేదు. అంతే కాదు ఈ భావన ప్రకారం సృష్టిలోని అన్ని వ్యక్తీకరణలు స్వయంగా దేవుని స్వరూపాలు. ఇది నిస్సందేహంగా కేవలం ఒక తాత్విక పరికల్పన. విశ్వంలో విభిన్న రకాల దృగ్విషయాలు లభిస్తాయన్నది నగ్నసత్యం.

ఇలాంటి పరిస్థితులలో ఏ విధమైన గుణ లక్షణాలు లేని కాల్పనిక దేవుడు విభిన్న రకాల సృష్టితాల రూపంలో ప్రత్యక్షం అవుతాడు అనేది కేవలం ఒక నిరాధారమైన పరికల్పన. ఈ విధమైన వైరుధ్యాల ద్వారా తేలిందేమిటంటే దేవుని గురించి పై పంక్తులలో ప్రస్తావించబడిన భావన కేవలం తాత్విక పరికల్పనే తప్ప దానికి మరేవిధమైన జ్ఞాన ఆధారం లేదు.

## 4. శాస్త్రీయ అధ్యయనం

నేటి కాలంలో ప్రకృతిని శాస్త్రీయంగా అధ్యయనం తర్వాత దేవునికి సంబంధించి ఈ తాత్విక భావన ఆచరణాత్మకంగా అవాస్తవం అని నిరూపితమైంది. ప్రస్తుత కాలంలో శాస్త్రీయ అధ్యయనం ద్వారా సృష్టిలో పరిపూర్ణ స్థాయిలో గొప్ప అర్థం (%ఎముఅఱఅస్త్ర%) ఉందని కూడా నిరూపించడం జరిగింది. ఈ విధమైన అర్థం ద్వారా తెలిసింది ఏమిటంటే దాని సృష్టికర్త ఒక మేధ (%ఎఱఅఎ%) కానిదే అది సాధ్యపడదు.

కావున శాస్త్రీయ రంగంలో దేవుని పేరు తీసుకోకుండానే, యావత్ విశ్వాన్ని ఉనికిలోకి తెచ్చిన ఒక మేధావి అయిన కళాకారుడు (%ఱత్వశ్రీశ్రీఱస్త్రవత్ ఎవ-ంఱస్త్రఅవతీ%) ఉన్నాడని ఒప్పుకోవడం జరిగింది. వివరాల కోసం అ(రిసాలా మాసపత్రిక అ(రిసాల మాస పత్రిక, సెప్టెంబర్ 2007, సైన్స్ ఔర్ ఇలాహియత్ అనే శీర్షికను చదవగలరు.

వాస్తవం ఏమిటంటే మనిషి పుట్టుకతోనే విభిన్న లక్షణాలతో కూడిన దైవిక భావన సహజసిద్ధంగా ఉంది. ఈ విధంగా శాస్త్రీయ అధ్యయనంలో విశ్వం చివరి స్థాయిలో ఒకే యూనిట్ (atom)యొక్క విభిన్న స్వరూపాలే కాని, ఈ ఐటమ్ అద్భుత రీతిలో విభిన్నమైన, పరస్పర విరుద్ధమైన అర్థవంతమైన విషయాల రూపాన్ని తీసుకుంటుంది. ఈ విశ్వంలో ఒకవైపు అత్యధికమైన వైరుధ్యం మరియు వైవిధ్యం తో బాటు మరోవైపు విశ్వంలోని వివిధ పదార్థాలలో అసాధారణమైన సామరస్యం (harmony)ఉంది అనేదానికి అటు మానవ స్వభావం, ఇటు బాహ్య లోకం, ఈ రెండూ కూడా సాక్ష్యం ఇస్తాయి. ఇటువంటి స్థితిలో భగవంతుని వివిధ పార్శ్వాలను ఊహించగలగాలని మనిషి మనసు కోరుకుంటుంది. ఆ కోరికకు సమాధానమే ఖురాన్లో ప్రస్తావించబడిన అల్లాహ్ యొక్క ఉత్తమ పేర్లు.

## 5. భగవంతుని భౌతిక రూపం

భగవంతుడిపై విశ్వాసం మనుషిలో అనాదిగా ఉంది. మానవ జీవ శాస్త్రం (anthropology) అధ్యయనం ద్వారా తేలీనదేమిటంటే ప్రతి మానవ సమాజం ఏదో రూపంలో దేవుడిని నమ్ముతుంది. ఈ దైవ భావన తత్వవేత్తలలోనూ, మతావలంబీకుల లోనూ ఉంది.

కానీ అటు తాత్వకత, ఇటు మతం రెండింటిలోనూ భగవంతుడిని కాస్మిక్ కిరణాలు (cosmic rays), గురుత్వాకర్షణ (gravity) మాదిరి ఒక నిర్గుణ దైవం (attributeless God)గా విశ్వసించడం జరిగింది.

అయితే సంపూర్ణ దైవభావన (abstract god) మనిషి మస్తిష్కంలో సంపూర్ణంగా నిలువదు. మనిషి భగవంతుడిని గుణ లక్షణాల పరంగా (in term of attributes) అర్థం చేసుకునేలా భగవంతుడి ఒక మోడల్ తయారు చేయాలనుకుంటున్నాడు. మనిషికి ఇదే అవసరం. దీని అసహజ వ్యక్తీకరణ ప్రతిఫలంగా విగ్రహాలు ఉనికిలోకి వచ్చాయి.

ఏదైనా వాస్తవాన్ని వాక్యాలు లేదా పేర్ల ద్వారా తన మస్తిష్క పరిధిలోకి తీసుకు రావటం మనిషికి ఉన్న పరిమితి. ఈ విధంగా అనేక విగ్రహాలు మనిషికి విభిన్న పదాలు లేక పేర్లు అందిస్తాయి. వాటి ద్వారా అతను తన ఊహకు అనుగుణంగా ఒక నమూనా రూపంలో దేవుడిని అర్థం చేసుకుంటాడు. మానవుడి స్వభావం యొక్క ఈ అవసరాన్ని పూర్తి చేసుకోవడం కోసం తప్పుడు రీతిలో విగ్రహాలను తయారు చేసుకొని, వాటిని పూజించనారంభించాడు.

అయితే విగ్రహాల రూపంలో భగవంతుడి నమూనా తయారు చేయటం ఒక నిరాధార పరికల్పన. ఎందుకంటే భగవంతుని విగ్రహాలు రూపం ఇవ్వడం ఒక అపరిమిత అస్తిత్వానికి పరిమిత రూపమివ్వడమే. ఇది భగవంతుడి వికృతరూపం అవుతుంది. ఇలా చేయడం భగవంతుడి పేరుతో భగవంతుడినే తిరస్కరించడం లాంటిది.

విగ్రహాలు మట్టి ద్వారా లేదా రాయి ద్వారా నిర్మితమవుతాయి. మనిషి స్వయంగా విగ్రహాలను నిర్మిస్తాడు. భగవంతుడికి విగ్రహ రూపం ఇచ్చినప్పటికీ ప్రతి మనిషి అది కేవలం మట్టి మరియు రాయి అని, వాటిలో ఏ ప్రత్యేకశక్తి లేదని భావిస్తాడు. కాబట్టి విగ్రహాల రూపంలో దైవారాధన ఆచరణాత్మకంగా కేవలం ఒక నిర్జీవ క్రతువు అవుతుంది. విగ్రహాలతో హృదయ సంబంధాన్ని ఏర్పరచుకోవడం మనిషికి సాధ్యం కాదు. కాబట్టి సహజసిద్ధంగానే కొన్ని ఆనవాయితీగా వస్తున్న క్రతువులు దైవారాధన స్థానాన్ని తీసుకుంటాయి. మనిషి దైవారాధన పేరుతో పూలు వేయడం, నైవేద్యాలు పెట్టడం వంటి కొన్ని నిర్జీవ క్రతువులే దైవారాధన అని భావిస్తాడు.

ఇంకా మనిషి దేవుని పేరుతో విగ్రహాలకు దగ్గరవుతాడు. కానీ విగ్రహాల నుండి సమాధానంగా అతనికి ఏ విధమైన ఇన్స్పిరేషన్ (inspiration) లభించదు. మనిషికి అంతర్గతంగా ఏ విధమైన ఆధ్యాత్మిక ఆహారం లభించదు. అందుచేత ఈ విగ్రహాల కల్చర్ కేవలం ఒక నిర్జీవ సంబంధం అవుతుంది. విగ్రహాలకు దగ్గరగా ఉన్నప్పటికినీ,

మనిషికి తల్లి లేదా తండ్రి తో కలిసినప్పుడు లభించేంత ఆధ్యాత్మిక స్థితి కూడా లభించదు.

మనిషి ఒక సజీవమైన వ్యక్తిత్వం. అతని స్వభావం రిత్యా అతనికి ఒక సజీవ దైవం అవసరం. రాతి విగ్రహం తో ఈ విధమైన ఆధ్యాత్మిక అనుబంధం ఏర్పడటం సాధ్యం కాదు. ఆధ్యాత్మిక అనుబంధం ద్వైపాక్షిక సంబంధం లాంటిది. మనలో సమస్యలున్నప్పుడు రెండో వైపు నుండి వాటికి సమాధానం లభించకపోతే ఏ విధమైన ఏకపక్ష సంబంధం కేవలం నామా మాత్రపు సంబంధం లేదా అసహజ సంబంధం అవుతుంది. అది మానవ జీవితంలో లో ఏ విధమైన వాస్తవ స్థాయిని పొందలేదు.

ఈ సంఘటన మరొక గంభీరమైన చెడును పుట్టిస్తుంది. అదేమిటంటే, ఈ విగ్రహాల కల్చర్ చివరికి బూటకపు కల్చర్ లేదా ప్రదర్శన కల్చర్ గా పరిణమిస్తుంది. విగ్రహాలలో దైవిక లక్షణాలను నిరూపించడం కోసం కల్పిత గాథలు  సృష్టించి వాటికి విపరీతమైన ప్రఖ్యాతి ఇవ్వడం జరుగుతుంది. ఇలా ఎందుకు జరుగుతుందంటే, విగ్రహాల ద్వారా ఏ ప్రతిఫలం అయితే లభించదో, అది లభించే చేసినట్టు లేదా లభించనుంది అన్నట్టు జనాలలో నకిలీ ముద్ర వేయబడాలని.

విగ్రహారాధన యొక్క ఇదే వ్యక్తీకరణ (phenomenon) సమాధి ఆరాధన ప్రపంచంలోనూ కనిపిస్తుంది. సమాధి ఆరాధకులు ఆ సమాధిలో ఉన్న వ్యక్తి గురించి విపరీతమైన కల్పిత గాథలు తెలపడం జరుగుతుంది. వారు బూటకపు కలల మాయాజాలం పన్నుతారు. ఆ బూటకపు గాథలు, బూటకపు కలలను అవి నిజమే అన్నంతగా పరి వ్యాపింపజేస్తారు. ఆ విధంగా విగ్రహాల సంస్కృతి మరియు దర్గా సంస్కృతి మనిషిని ఉన్నత నైతికత నుండి దివాలా తీసేలా చేస్తుంది

మనిషి తన స్వభావరీత్యా ఒక భావోద్వేగ అస్తిత్వం. భావోద్వేగాలలో వైవిధ్యం

(diversification) సాధ్య పడదు. మనిషి స్వభావ రీత్యా భావోద్వేగాలకు ఏదైన ఒక కేంద్రాన్ని కాంక్షిస్తాడు. భావోద్వేగాలకు అనేక కేంద్రాలు ఉండటం ఆచారణాత్మకంగా సాధ్యపడని ఒక అసహజ విషయం. విగ్రహారాధన ఈ విషయంలో కూడా మానవ మనస్తత్వంతో ఢీకొంటుంది. స్వాభావికంగా మనిషి ఏదో ఒక విషయంతో భావోద్వేగా సంబంధం కలిగి ఉంటాడు. విగ్రహారాధన మతంలో ఈ కేంద్రాలు అనేకం అవుతాయి. దీని ఆచరణాత్మక ప్రతిఫలంగా నిజ దైవారాధన సమూలంగా తుడుచుకోపోతుంది. దైవారాధన పేరిట కొన్ని నిర్జీవ వ్యక్తీకరణలు మిగిలి ఉంటాయి. ఇంతకు మించి మరేమీ లేదు.

## 6. ఒక ఉదాహరణ

ఒక కొడుకు తన తల్లికి దూరమైతే ఆ తల్లి ఏ మట్టితోనో లేదా రాయితోనో కొడుకు విగ్రహం తయారు చేసి ప్రతి ఉదయం, సాయంత్రం పుష్పాభిషేకం చేయడం లేదా తన కొడుకుకి సంబంధించిన విభిన్న అంశాల గురించి అనేక విగ్రహాలు చేసి వాటి ముందు విభిన్న మతాచారణాలు చేయడం లాంటివి చేయదు. ఒకవేళ ఆ తల్లి ఈ విధంగా చేస్తే ఆమె భావోద్వేగాలకు స్వాంతన లభించదు. తన కొడుకుతో ఏ విధమైన సంబంధమూ ఏర్పడదు. ఏ తల్లైన ఇలా చేస్తే ఆమె కొడుకుతో సంబంధం కేవలం ఒక ప్రదర్శనా పూర్వక ఆచారం అవుతుంది.

ఈ విధమైన బాహ్య ఆచారాలు ఏ స్థాయిలో కూడా తల్లి కొడుకుల మద్య ఉన్న రమణీయ అనుబంధాన్ని భర్తీ చేయలేవు. ఏ తల్లి ఎపుడూ ఈ విధంగా చేయకపోవటానికి కారణం ఇదే. తల్లి తన బిడ్డతో ఎల్లవేళలా ఊహాత్మకమైన అనుబంధాన్ని కలిగి ఉంటుంది. అంతేకాని ఒక విగ్రహాన్ని ఏర్పాటు చేసి దాని ద్వారా సంబంధాన్ని ఏర్పరచుకొనే ప్రయత్నం చేయదు.

దేవుని పేరుతో దేవుని విగ్రహాలు తయారు చేయటం ఎంతటి వెర్రి చేష్టో ఈ ఉదాహరణ ద్వారా అర్థం చేసుకోవచ్చు. ఎవరైతే దేవుని పేరున విగ్రహాలను పూజిస్తారో

లేదా దేవుని పేరున సమాధులను ఆరాధిస్తారో, దర్గాహ్ ల వద్ద సాష్టాంగం చేస్తారో, పుష్పాభిషేకాలు, చాదర్లు కప్పడాలు చేస్తారో అలాంటివారు దేవునితో వాస్తవ సంబంధాన్ని కోల్పోతారు. వారు ఎల్లవేళలా బాహ్య ఆచారాలలో బతికేస్తుంటారు. భగవంతునితో సంబంధం యొక్క వాస్తవ రమనీయతను ఎన్నటికీ ఆస్వాదించలేరు. ఇంతకు మించి మరేమీ లేదు.

## 7. దేవుని ఉత్తమ పేర్లు - భగవంతుని ఊహాత్మక నమూనా

అల్లాహ్ పేర్ల వ్యవహారం దీనికి పూర్తిగా భిన్నమైనది. అల్లాహ్ పేర్ల ద్వారా వ్యక్తి వాస్తవ రీతిలో దైవ భావన తన మస్తిష్క పరిధిలో తెచ్చుకునే వాస్తవ రీతిలో దేవునితో అనుసంధానమయ్యే సమర్థుడు అవుతాడు.

విగ్రహారాధన మతంలో మనిషి దేవుని భౌతిక నమూన (physical model) తయారు చేస్తాడు. ఈ విధమైన నమూనా చేయడం తీవ్రమైన అవిధేయత అవుతుంది. అది దైవారాధన కల్చర్ ను ఒక నిర్జీవ ఆచారం అయ్యేలా చేస్తుంది. వాస్తవమేమిటంటే, విగ్రహారాధన కల్చర్ లేక దర్గాహ్ కల్చర్ దేవుని దైవత్వాన్ని తక్కువ చేసి చూపెట్టడం (underestimation) లాంటిది. విగ్రహారాధన కల్చర్లో లేదా సమాధియారాధన కల్చర్లో మహోన్నత దైవిక నైతిక విలువలు ఎన్నటికీ ఉద్భవించవు.

ఈ పొరపాటుకు అల్లాహ్ ఉత్తమ పేర్లు దిద్దుబాటు వంటివి. అల్లాహ్ ఉత్తమ పేర్ల ద్వారా మానవునికి దేవుని సంభావిత నమూన (conceptual model) లభిస్తుంది. మరియు నిస్సందేహంగా దేవుని సంభావిత నమూనే సరైన నమూనా. అల్లాహ్ ఉత్తమ పేర్ల రూపంలో మనిషి దేవునితో సంభావిత సాంగత్యం ఏర్పరుచుకోవటానికి సరైన పదాలను పొందుతాడు. అల్లాహ్ ఉత్తమ పేర్ల ద్వారా భాగ్యవంతునితో ఏర్పడే సంబంధం సజీవమైనది మరియు సుపరిచితమైనది.

ఉదాహరణకి మానవుడు స్వాభావికంగా దేవుడు ఒక్కడే అయ్యుండాలని ఆ

దేవుడు సజీవుడు, శాశ్వతంగా ఉండే వాడై ఉండాలని కోరుకుంటాడు (3:2) అయితే అతను సరిగ్గా తన స్వాభావిక కోరిక మేరకు వెంటనే భగవంతుని ఒక వాస్తవ నమూనా పొందుతాడు.

ఆ తర్వాత సహజ సిద్ధంగా భగవంతుడు మరియు భక్తుడి నడుమ ఒక సజీవ సంబంధం ఏర్పడుతుంది. దీని ప్రకారం అల్లాహ్ యొక్క ఉత్తమ పేర్లు భగవంతునికి, భక్తునికి నడుమ సంభావిత సంబంధపు (contact at conceptual level) సజీవ మరియు వాస్తవ మార్గములు. అవి మనిషి యొక్క స్వాభావిక ప్రశ్నకు సంపూర్ణ సమాధానము.

అల్లాహ్ పేర్లు మనిషి కోసం దేవుని యొక్క ప్రామాణిక పరిచయాలు. అల్లాహ్ ఉత్తమ పేర్ల ద్వారా మనిషి దేవుని గుణాల అస్తిత్వం యొక్క నమ్మశక్యమైన భావన తన మస్తిష్క పరిధిలో తీసుకోరాగలాడు. అల్లాహ్ ఉత్తమ పేర్లు ఏ వ్యక్తి పరికల్పనతో ముడిపడని ఊహాత్మక నమూన. అవి దేవుని గురించి దైవిక జ్ఞానంతో ముడిపడి ఉంటాయి.

అల్లాహ్ ఉత్తమ పేర్ల యొక్క ఈ మాడెల్ మతపరమైన అనిశ్చితిలో వెంపర్లాడుతున్న మనిషికి విశ్వాసపు మూలాన్ని అందిస్తుంది. అల్లాహ్ ఉత్తమ పేర్ల ద్వారా మనిషి దైవాన్ని సంపూర్తిగా అర్థం చేస్కోవడానికి అవసరమైన సరైన ఫ్రేమ్ వర్క్  ని పొందుతాడు .

## 8. దేవుని ఉత్తమ పేర్లు - ఇతర మతాలు

అల్లాహ్ యొక్క పేర్లను చారిత్రక దృక్కోణంలో అధ్యయనం చేసినట్లయితే ఒక విచిత్రమైన విషయం ఆవిష్కృతం అవుతుంది. అదేమిటంటే, అల్లాహ్ ఉత్తమ పేర్ల భావన (concept) ఇస్లాంలో మినహాయిస్తే ప్రస్తుతం ఉనికిలో ఉన్న మరే మతంలోనూ,మరే విశ్వాస వ్యవస్థలోనూ కనిపించదు. ఇది ఇస్లాంలో ఉన్న

అసాధారణ విశేషణం. ఇది సాధారణ విషయం కాదు. మీరు ఇస్లాం మరియు ఇతర మతాల తులనాత్మక అధ్యయనం చేసినట్లయితే ఇది స్వభావ రీత్యా చాలా సున్నితమైన విషయం. కాబట్టి దీని ఫలితంగా ఇస్లాంలో తప్పితే మరే మతంలోనూ దేవునికి, దాసునికి నడుమ లోతైన సంబంధం కనిపించదు. ఇతర మతాలలో దేవుని స్థాయి కేవలం ఒక ప్రతీకాత్మక ఆస్తిత్వం (symbolic god) గానే ఉందికాని వాస్తవ, సజీవ దైవంగా కాదు.

ఉదాహరణకు యూద మతం తీసుకోండి. యూదుల విశ్వాసలకు మూలం బైబిల్ లోని పాత నిబంధన. మీరు ఆ గ్రంథాన్ని అధ్యయనం చేసినట్లయితే అల్లాహ్ ఉత్తమ పేర్ల విశిష్టమైన దైవ పరిచయం అంటూ ఏమి లేదు. ఒక చోట దేవుని గురించి తెలుపుతూ అతని గురించి **"నేను ఉన్నవాడను అనువాడనై యున్నాను"** అనే పదాలు వచ్చాయి. ఈ క్రమంలో బైబిల్ లోని అసలు వాక్యాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

> **"మోషే చిత్తగించుముబీ నేను ఇశ్రాయేలీయులయొద్దకు వెళ్లి వారిని చూచిమీ పితరుల దేవుడు మీ యొద్దకు నన్ను పంపెనని వారితో చెప్పగా వారుఆయన పేరేమి అని అడిగిన యెడల వారితో నేనేమి చెప్పవలెనని దేవుని నడిగెను. అందుకు దేవుడునేను ఉన్నవాడను అను వాడనైయున్నానని మోషేతో చెప్పెను. మరియు ఆయనఉండుననువాడు మీయొద్దకు నన్ను పంపెనని నీవు ఇశ్రాయేలీయులతో చెప్పవలెననెను. నిర్గమకాండము" 3: 13,14**

అదేవిధంగా క్రైస్తవ మతానికి మూల గ్రంథం బైబిల్ లోని కొత్త నిబంధన. అందులో మహనీయ యేసును శిలువ మీదకి ఎక్కించినపుడు ఆయన నోటి వెంట ''ఏలోయీ, ఏలోయీ లామా సబక్తాని'' అనే పదాలు వచ్చాయి. అ మాటలకు నా దేవా, నా దేవా, నన్ను ఎందుకు చెయ్యివిడిచితివని అర్థము.

My God, my God, why hast thou forsaken me? {Mark 15:34}

క్రైస్తవ చర్చి విశ్వాసం ప్రకారం యేసు ప్రభు శిలువ వేయబడటం యాదృచ్ఛిక సంఘటన కాదు. చర్చి విశ్వాసం ప్రకారం అది దేవుని ప్రణాళికలో భాగంగా జరిగినది. పాప పరిహార సిద్ధాంతం (atonement) ప్రకారం యేసును కేవలం మానవాళి పాపాల పరిహారం కోసమే యహెూవా ఈ లోకంలోకి పంపాడు. యేసు దానిని సంతోషంగా నిర్వర్తించాడు.

చర్చి ప్రకటించిన విశ్వాసాల ప్రకారం దేవుడు  త్రిత్వంలోని ఒక భాగం. క్రైస్తవ విశ్వాసాన్ని ట్రినిటీ (trinity) అని చెప్పడం జరిగినది. అంటే, మూడులో ఒకటి, ఒకటిలో మూడు. ఈ విశ్వాసం ప్రకారం మహనీయ యేసు సాధారణ వ్యక్తి కాదు, ఆయన దేవుడిలోని ఒక భాగం.

ఇలాంటి పరిస్థితులలో మహనీయ యేసు గురించి ప్రస్తావిత సంఘటన మనిషి కోసం దేవుని విషయంలో భరోసాకి మూలం కాజాలాదు. ఈ సంఘటనలో దేవుడే నిస్సహాయుడై ఫిర్యాదు చేస్తున్నాడు. తనకు తానే విసర్జింపబడిన వాడిగా భావిస్తున్నాడు. నాటి పాలకుల నుండి తనని తాను రక్షించుకునే శక్తి కూడా అతని వద్ద లేదు. ఇటువంటి దేవుడు ఇతర మానవులకు ఏవిధంగా నమ్మకానికి మూలం కాగలడు? మనిషికి నమ్మకానికి మూలాధారామయ్యే దేవుడు కావాలి. కానీ క్రైస్తవం మనిషికి, దేవుడే స్వయంగా నిస్సహాయుడిగా కనిపించే  దైవ భావన ఇస్తుంది.

దీని తర్వాత ఆర్యన్ మతాలనబడే హిందూయిజం వగైరా మతాలను చూడండి. ఈ మతాలలో పర్సనల్ గాడ్ (personal god) భావన లేదు. ఈ మతాలలో దేవుడనబడే పద్యం వాడబడినప్పటికీ అది కేవలం ఒక ప్రతీకాత్మకమైన పదం. ఎందుకంటే ఈ మతాలలో దైవ విశ్వాస నిర్ధారణ కోసం శాశ్వతమైన అస్తిత్వ భావన లేదు.

మనకు తెలిసినట్టుగా, ఆర్యన్ మతాలలో దేవుడిని నిరాకరుడి (formless God)గా భావించటం జరుగుతుంది. వీరి విశ్వాసం ప్రకారం దేవుడు నిర్గుణుడు. అనగా ఆయనకు ఏ లక్షణాలు లేవు. ఇలాంటి పరిస్థితులలో భగవంతుడిని ఒక "నిర్ధిష్టమైన ఆస్తిత్వం"గా భావించడం మనిషికి సాధ్య పడదు. హిందూ మతంలో దేవునికి ప్రార్థనాలయం లేకపోవటానికి ప్రధాన కారణం ఇదే. వారి వద్ద విగ్రహారాధన అయిన జరుగుతుంది లేదా మత గురువుల ఆరాధన అయిన జరుగుతుంది. ఎందుకంటే విగ్రహం లేదా గురువు యొక్క గుర్తింపు వారికి సాధ్యమే అనిపిస్తుంది. కానీ, దేవుడి అస్థిత్వం వారికి అనూహ్యమైనది.

## 9. దైవ భావన - ఉత్తమ నామములు

దైవ భావన అనేది మనిషి అచేతనంతో మిళితమై ఉంది. మనిషి తన స్వభావాన్ని బట్టి ఈ అచేతనాన్ని (సబ్ కాన్షియస్) సచేతనం (కాన్షియస్)లోకి తీసుకొరావాలి అనుకుంటాడు. ఉత్తమ నామములు భావన మనిషిలో ఉన్న ఈ స్వాభావిక అవసరాన్ని పూర్తి చేస్తుంది. ఉత్తమ నామముల స్థితి ఒక మేధో నమూనా వంటిది. ఇది మనిషి ఫ్రేమ్ వర్క్ కి అనుగుణంగా దేవుని అస్తిత్వాన్ని అవగాహన అయ్యేలా చేస్తుంది.

విభిన్న మతాలలో దేవుని అస్తిత్వం గురించి భిన్నమైన నమూనాలు తెలపటం జరిగినది. వాటిలో రెండు నమూనాలు ఎంతో ప్రముఖమైనవి. మొదటిది సాకార నమూనా, రెండవది నిరాకార నమూనా. అయితే ఈ రెండు కూడా మనిషి ఫ్రేమ్ వర్క్ రీత్యా అవగాహనకు అనువైనవి కావు. ఈ రెండు నమూనాలు కేవలం కగీతాలకో లేక వాక్యాలకో పరిమతం అవ్వటానికి ఇదే కారణం. వాస్తవానికి అవి మన చేతనంలో ఇమడలేవు.

దీని కారణం ఏమిటంటే, ఈ రెండు నమూనాలు మనిషికి సంబంధించి లోపభూయిష్టమైనవి. ఆకార నమూనా మరో విధంగా చెప్పాలంటే విగ్రహాల నమూనా

ఎలాంటి దైవ భావన ఇస్తుందంటే, చూడటానికైతే దానికో బాహ్య స్వరూపం ఉంటుంది కానీ అది పూర్తిగా నిస్సార (powerless) వంతమైనది. మరోవైపు నిరాకార నమూనా ఒక శక్తిలానే అనిపిస్తుంది. కానీ ఈ శక్తి గురుత్వాకర్షణ (gravity) మాదిరి గుణ రహిత (attributeless)మైనది. ఈ విధంగా ఈ రెండు నమూనాలు మనిషి ఎరుకలో ఉన్న ఫ్రేమ్ వర్క్ ప్రకారం అస్పష్టమైనవి. అవి మనిషి స్వభావానికి సమాధాన పరచలేవు. ఉత్తమ నామములు ఈ ఖాళీని భర్తి చేస్తాయి.

## 10. దేవుని గుణ నామములు - స్వభావ అన్వేషణకు సమాధానం

దేవుని గుణ నామముల అధ్యయనం ద్వారా తెలిసేదేమిటంటే, దేవుని అన్నీ పేర్లు మనిషికి సంబంధించి దేవునితో పరిచయం వంటిది. మనిషి స్వాభావికంగా తన కంటె ఆధిక్యత కలిగిన ఒక అస్తిత్వాన్ని కోరుకుంటాడు. మానసిక శాస్త్ర అధ్యయనం ద్వారా మనిషి పుట్టుకతోనే ఒక వెతుకులాడే జంతువు (seeking animal) అని తేలింది. మనిషి తన పూర్తి ఉనికిని బట్టి ఒక మహోన్నత వ్యక్తిత్వాన్ని అన్వేషిస్తున్నాడు. ఆ మహోన్నత,పరిపూర్ణ అస్థిత్వం మనిషిలో ఉండే లోపాలను భర్తీ చేయగలగాలి. అతని భావోద్వేగాలకి, అనుభూతులకు కేంద్రమవ్వాలి.

అల్లాహ్ ఉత్తమ పేర్లు సరిగ్గా ఇదే పనిచేస్తాయి. ఉత్తమ పేర్లంటే ఉత్తమ లక్షణాలని అర్థం. ఉత్తమ పేర్ల ద్వారా తెలపబడిన దేవుని ఈ లక్షణాలు భగవంతుని ఖచ్చితమైన పరిచయం కావు. అయితే  అవి మనిషి గ్రహన శక్తి పరంగా తను అన్వేషించే దేవుని పరిచయం. కాబట్టి ఏ వ్యకి అయిన ఈ ఉత్తమ పేర్లని వాటి సంపూర్ణ అర్థంలో తెలుసుకున్నప్పుడు, అతను ఏ దైవం కోసం వెతుకులాడుతున్నాడో ఆ దైవుడు అతనికి ఉన్నఫలంగా ఉత్తమ పేర్ల రూపంలో పరిచయం అవుతాడు.

ఉదాహరణకి అల్లాహ్ ఉత్తమ పేర్లలోని అల్-గనీ ని చూడండి. గనీ అనే పదానికి ఏ అవసరం లేని వాడని అర్థం. అంటే, ఇతరుల నుండి ఏమీ తీసుకోనవసరం

లేని, ఇతరుల అన్నీ అవసరాలు తీర్చగలిగే అస్తిత్వం అని అర్థం. ఈ భావన చేతనంగానో లేక అచేతనంగానో ప్రతి వ్యక్తిలోనూ ఉంది. దీని అనంతరం మనిషి అల్లాహ్ ఉత్తమ పేర్ల ద్వారా అల్లాహ్ను అల్ గనీ  (ఏ అవసరం లేని వాడు) గా ఉండటం దేవుని ఒక లక్షణం అని తెలుసుకున్న వెనువెంటనే అతను వెతుకుతున్న దైవాన్ని కనుగొన్న విషయం తెలుసుకుంటాడు. ఖురాన్ లో తెలుపబడిన ఈ క్రింది వాక్యం వాస్తవికత ఇదే.

**"ఓ ప్రజలారా! మీరంతా అల్లాహ్ అవసరం కలిగినవారు. అల్లాహ్ మాత్రం అక్కరలేనివాడు. (సర్వ విధాలా) స్తుతించదగినవాడు."-ఖురాన్ 35:15**

ఈ విధంగానే ప్రతి వ్యక్తిలో అచేతనంగానో లేక సచేతనంగానో మరో భావోద్వేగం ఉంది. అదేమిటంటే,  జీవనోపాది పై  ఆధారపడ్డ జీవి అని భావిస్తాడు. జీవనోపాది అనేది మానవ జీవితం ఆధారపడిన అన్నీ విషయాలను సూచిస్తుంది. మానవుడు ప్రతి క్షణం నీరు, ఆహారం, గాలి, ఆక్సీజన్ మరియు వెలుతురు వంటి  మొదలగు వస్తువులెన్నోతనకు అవసరమని భావిస్తూ ఉంటాడు. ఇవన్నీ తగినంత రీతిలో, చాలా సమృద్ధిగా ఇహలోకంలో అందుబాటులో ఉన్నాయి.

మనిషి సహజంగానే ఏ మూల్యం ఆశించకుండా తన ఈ అవసరాలన్నీ తీరుస్తున్నదెవరో తెలుసుకోవాలని కోరుకుంటాడు. ఆ మహోపకారి యొక్క దయా దాక్షిణ్యాలను గుర్తించి పరిపూర్ణమైన అంగీకారం, కృతజ్ఞత భావంతో తనని తాను ఆ మహోపకారి సమక్షంలో అర్పించుకోవాలని కోరుకుంటాడు. సరిగ్గా ఇక్కడే దేవుని గుణ నామములలో అతనికి మార్గదర్శకం దొరుకుతుంది.

దేవుని పేర్లలో మరొకటిది అల్ రజ్జాక్ (ఉపాది ప్రదాత). మనిషి భగవంతుడిని ఉపాది ప్రధాతగా గుర్తిచినపుడు తన కోరికకు సమాధానం దొరికిందని అకస్మాత్తుగా తెలుసుకుంటాడు. ఈ వాస్తవం గురించి ఖురాన్లో ఈ క్రింది విధంగా ప్రస్తావించటం జరిగినది.

**అల్లాహ్ యే స్వయంగా అందరికీ ఉపాదిని సమకూర్చేవాడు. ఆయన మహా శక్తిశాలి, మహాబలుడు. -ఖురాన్ 51:58**

ఇదే విధంగా ప్రతి మనిషికి మరో అవసరం కూడా ఉంది. ప్రస్తుతం మనిషి తన జీవితం గడపాల్సిన ఈ లోకం మానవుడు సక్రమంగా జీవించలేని విధంగా తయారైంది. అదే విధంగా మనిషిలో ఎన్నో కోరికలు, అభీష్టాలు ఉన్నాయి. వాటి ప్రభావంతో మనిషి మాటి మాటికి తప్పిదాలు చేస్తుంటాడు. ఇలాంటి పరిస్థితులలో ప్రతి మనిషి తన అపరాధ భావనల నుండి ఏ విధంగా విముక్తుడు అవ్వాలి, తనని తాను ఏవిధంగా పరిశుద్ధాత్మునిగా తీర్చిదిద్దుకోవాలని మధన పడుతుంటాడు. సరిగ్గా ఇక్కడే దేవుని గుణ నామములలో అతను ఓదార్పుని పొందుతాడు.

దేవుని మరోపేరు అల్ గఫూర్. గఫూర్ (అపరాధాన్ని మన్నించేవాడు) అన్న భావనలో మనిషి పూర్తి మనశ్శాంతిని పొందుతాడు. ఖురాన్లోని ఈ క్రింది వాక్యం ఈ వ్యవహారంలో మనిషికి మార్గదర్శి.

**ఓ ప్రవక్తా వారితో ఇలా చెప్పు! "తమ ఆత్మలపై అన్యాయానికి ఒడిగట్టిన ఓ నా దాసులారా! మీరు అల్లాహ్ కారుణ్యం పట్ల నిరాశ చెందకండి. నిశ్చయంగా అల్లాహ్ పాపాలన్నింటినీ క్షమిస్తాడు. నిజంగా ఆయన అమితంగా క్షమించే వాడు, అపారంగా కరుణించేవాడు." -ఖురాన్ 39 : 53**

## 11. పాయింట్ ఆఫ్ రిఫెరెన్స్

ఖురాన్లో ప్రస్తావించిన దేవుని పేర్లలోని ప్రతి పేరు మనకు యోచన చేయడం కోసం ఒక పాయింట్ ఆఫ్ రేఫెరెన్స్ ను అందిస్తాయి. ఈ పేర్ల ద్వారా మనం దేవుని అస్తిత్వాన్ని అవగాహన చేసుకోవటానికి మరియు దేవుని విభిన్న లక్షణాలను ధ్యానిస్తూ దేవుని అస్తిత్వంతో నిశ్చితమైన ప్రత్యేక హృదయ సంబంధం ఏర్పరచుకోవటానికి నిర్ణీత మార్గదర్శకం లభిస్తుంది. దేవునితో ఏర్పడే ఈ సంబంధం పేరే దైవిక అవగాహన (మారిఫత్).

ఖురాన్లో అల్లాహ్కు మంచి పేర్లున్నాయి అని చెప్పబడిన ప్రతి చోట "కాబట్టి మీరు ఆ పేర్లతో ఆయన్నే పిలవండి. ఆయన పేర్ల విషయంలో వక్రంగా వాదించే వారిని వదలి పెట్టండి (7:180)" అని తెలపడానికి గల కారణం ఇదే. అంటే, ఆ పేర్ల ద్వారానే దేవునిని సంపూర్ణ గుణ సంపన్నుడిగా గుర్తించాలే గాని, ఇతరులు కల్పించుకున్న పేర్ల ద్వారా కాదు.

దైవం అంటే ఏమిటి? దేవుడు ఒక కోణంలో మన నిస్సహాయతను పరిహరించేవాడని చెప్పవచ్చు. మానవుడు పూర్తి నిస్సహాయుడిగా సృష్టించబడ్డాడు. భగవంతుడు సృష్టికర్త, యజమాని అవ్వటం చేత సర్వశక్తిమంతుడు. అందుచేత మనిషి ప్రతి సందర్భంలోనూ భగవంతుడిని వేడుకోవటం అత్యంత సహజం. ఈ విషయంలో దేవుని గుణ నామములు సహాయకారి కాగలవు.

దేవుని ఈ పేర్లన్నీ వాస్తవానికి మానవుని అవగాహన పరమైనవే. మానవ మనస్తత్వం ప్రకారం ఏ దైవిక సూచనలు అవసరమో అవన్నీ ఈ పేర్లలో ఉన్నాయి. మనిషి తన నిస్సహాయతను, దాస్యత్వాన్ని మరియు ఒక మనవునిగా తన స్థాయి ప్రకారం ఏదైనా ఒక భావోద్వేగం అతనిలో జనించినపుడు ఈ దైవిక పేర్లు అతనికి వెంటనే ఒక మార్గదర్శక పదాన్ని అందిస్తాయి. ఈ మార్గదర్శక పదాల ద్వారా మనిషి ఏ విధంగానైతే టెలిఫోన్ ద్వారా ఒక నెంబర్ డయిల్ చేసి తను కోరుకున్న వ్యక్తితో తక్షణమే సంప్రదిస్తాడో, ఆ విధంగానే సర్వలోకాలకు పరిపోషకుడైన భగవంతునితో సంప్రదించగలడు.

## 12. కొన్ని ఉదాహరణలు

మానవుడు పుట్టుకతోనే అన్వేషణ చేసే జంతువు (truth seeking animal) అన్నది ఒక వాస్తవం. గూఢంగా ఉన్న ఈ స్వభావం యొక్క ప్రభావంతో, మనిషిలో తనకు మార్గదర్శకత్వం యొక్క కాంతిని ఇవ్వగల ఏదో ఒక ఉన్నతమైన అస్తిత్వం

ఉండాలనే భావోద్వేగం కలుగుతుంది. అటువంటి సమయంలో అతను ‘‘ఓ మార్గదర్శక ప్రదాత! నీ ప్రత్యేక కారుణ్యంతో నాకు మార్గదర్శనం చేయి’’ అని వేడుకుంటాడు.

నేటి ప్రపంచంలో, మనిషి నిస్సహాయంగా భావించే పరిస్థితిని తరచుగా ఎదుర్కొంటాడు. అటువంటి సమయంలో, అతని స్వభావంలో దాగి ఉన్న భావోద్వేగం అతన్ని మహోన్నతమైన అస్తిత్వాని వేడుకోవాలని కోరుకుంటుంది. ఇక్కడ అతను దేవుని గుణ నామములలో నుంచి ఈ మహోన్నత అస్తిత్వానికి సంబంధించిన సరైన దైవిక పేరును పొందుతాడు. దానిని ప్రస్తావిస్తూ, ‘‘ఓ దేవా, నీవే నా సహాయకుడవు, కాబట్టి నాకు అన్ని విధాలుగా సహాయం చేయి’’ అని వేడుకుంటాడు.

మనిషి ఎల్లవేళలా ఒకేలా ఆలోచించలేడు. అతని మానసిక నిర్మాణం కారణంగా, మనిషికి ఎల్లప్పుడూ పదాలు అవసరం, వాటి ద్వారా అతను తన మనస్సులోకి ఒక ఆలోచనను లేదా భావాన్ని తీసుకురాగలడు. దేవుని గుణ నామముల (అస్మా ఎ హుస్నా) స్వభావం కూడా ఇదే. దేవునికి ఏ ఏ పేర్లు ఉన్నాయో సమగ్రంగా తెలియజేయటం ఉత్తమ పేర్ల ఉద్దేశం కాదు. అవి కేవలం మానవుని సంగ్రహణకు సంబంధించినంత మేరకే భగవంతుని పేర్లను తెలియజేస్తాయి. అల్లాహ్ ఉత్తమ పేర్లు మనిషి అవసరాల ప్రకారం తెలియజేయడం జరిగిందే గాని భగవంతుని దైవిక అస్తిత్వం యొక్క మహోన్నత వాస్తవికతా దృక్కోణం నుండి కాదు.

ఉత్తమ పేర్లు (అస్మా ఎ హుస్నా) అంటే, ఉత్తమ గుణగణాలు (సిఫాత్ ఎ హుస్నా) అని అర్థం. కానీ, ఉత్తమ పేర్లు స్వయంగా భగవంతుని సంపూర్ణ పరిచయం కావు. అవి మనిషి సంగ్రహణ ప్రకారం దేవుని గురించి పరిచయం చేసేవి. వాస్తవానికి ఉత్తమ పేర్లు జికర్ ( భగవంతుని స్మరణ) మరియు దుఆ (వేడుకోలు) గురించి మనిషికి పాయింట్ అఫ్ రిఫరెన్స్ అందిస్తాయి. ఉదాహరణకు ఒక మనిషికి జీవనోపాధి అవసరం అయిందనుకోండి అతను దేవునితో ‘‘ఓ ఉపాధి ప్రదాత! నీవు

నాకు ఉపాధిని ప్రసాదించు'' అని, ఒక వ్యక్తి నిస్సహాయంగా భావిస్తే, అతను ''ఓ నిజమైన సర్వశక్తిమంతుడా! నా నిస్సహాయతను పరిహరించు'' అని వేడుకో గలుగుతాడు.

## 13. అనిర్వచనీయం కాదు

ఉత్తమ పేర్ల గురించి సర్వ సాధారణంగా హురూఫే ముకత్తఆత్ (విడి పొడి అక్షరాలు) మాదిరి అవి కూడా అనిర్వచనీయ పదాలు అనే భావన ఉంది. మాంత్రికుల మంత్రాల మాదిరి వీటిలో కూడా ఏదో అద్భుతమైన ప్రభావం దాగుందని, మనం వాటిని నేర్చుకొని వల్లిస్తే అనిర్వచనీయ రీతిలో వాటి అసాధారణ ఫలితాలు లభిస్తాయనే భావన అత్యధికులలో తిష్ట వేసింది.

అయితే ఉత్తమ పేర్ల వ్యవహారంలో ఈ విధమైన భావన నిరాధారమైనది. ఉత్తమ పేర్లు ఏ స్థాయిలో కూడా అనిర్వచనీయాలు కానేరవు. అవి పూర్తిగా ఎరుకలో ఉన్న, అర్థవంతమైన వాస్తవానికి మార్గదర్శనం చేస్తాయి. ఈ ఉత్తమ పేర్లు నిస్సందేహంగా మానవుని పట్ల మహోన్నత కారుణ్యం లాంటివి. అయితే ఈ కారుణ్యం అనిర్వచనీయమైనది కాదు. ఇది పూర్తిగా మన అవగాహన పరిధిలో ఉన్న విషయం. దీనిని శాస్త్రీయంగా వ్యాఖ్యానించవచ్చు.

దేవుని గుణ నామములు వాస్తవానికి దైవ కారుణ్యపు స్పష్టమైన ద్వారాలు. మనిషి వాటిని అన్వేషించి ఆ మార్గాల ద్వారా ప్రయాణించి దైవ కారుణ్యపు లోకానికి చేరుకోవాలనే ఖురాన్లో ఈ ద్వారాలను తెరవటం జరిగినది. దేవుని గుణ నామములు దైవ కారుణ్యపు సుందర ద్వారాలు. ఉత్తమ పేర్లు భగవంతునితో అనుసంధానానికి మార్గాలు. ఉత్తమ పేర్లు మన మానో మస్తిష్కాలను మేల్కొలిపి అంధకారం నుంచి వెలుగు వైపు నడిపించటం కోసం స్వయంగా అల్లాహ్ తరపు నుంచి ప్రసాదించబడిన దైవిక అవగాహనకు చెందిన ప్రధాన తాళం చెవులు

## 14. ఉత్తమ పేర్లు - మనిషి

కమ్యూనికేషన్ చరిత్ర ను తెలిపే ఒక పుస్తకం రాయబడితే, అందులో పావురాల ద్వారా సందేశం, టెలిగ్రాఫ్, టెలిఫోన్, మొబైలు వంటి విషయ సూచిక ఉంది అనుకోండి. ఆ పుస్తకం రాయబడిన భాష గురించి క్షుణ్ణంగా తెలిసిన వ్యక్తి ఆ పుస్తకాన్ని చదివాడు అనుకుందాం. కానీ పావురాలు, టెలిగ్రాఫ్, టెలిఫోన్, మొబైలు వంటి వస్తువులను అతను ఇదివరకు ఎపుడూ చూసి ఉండకపోయినట్లైతే అతను ఆ విషయాల వాస్తవికతను బొత్తిగా అర్థం చేసుకోలేడు. ఈ విధమైన పుస్తకం ఒక అవగాహనా పరుడైన వ్యక్తికి సందేశాత్మక పుస్తకమైతే, అవగాహన లేని వ్యక్తికి అది కేవలం ఒక చిక్కు ప్రశ్న అవుతుంది.

దేవుని గుణ నామముల వ్యవహారం కూడా ఇంతే. దేవుని సుందర నామాలు ఖురాన్ మరియు హదీసులో పేరు పేరున తెలపడం జరిగింది. ఈ పేర్లను ఆ గ్రంథాలలో కేవలం ఉచ్చరిస్తే సరిపోదు, ఖురాన్ మరియు హదీసుల్లో ప్రస్తావించినప్పటికి ఈ పేర్లన్నీ ఒక అపరిచిత విషయాన్ని కనుగొనడం వంటివి. ఒక మనిషి వ్యక్తిగతంగా పరిశోధన చేసి వాటి జ్ఞానం పొందినప్పుడే ఆ పేర్ల వాస్తవికతను అర్థం చేసుకుంటాడు. వ్యక్తిగత పరిశోధన లేకుండా ఈ పేర్లు ఏ వ్యక్తికైన అవి కేవలం వట్టి పేర్లే అవుతాయే గాని దైవిక జ్ఞాన ఖజానా కాజాలవు.

## 15. మహోన్నత నామము

భగవంతుని సుందర నామాల పరంపరలో ఒక వాదన ఏమిటంటే, దేవునికి గొప్ప పేరు ఏదైనా ఉన్నదా? ఒకవేళ ఉంటే అది ఏంటి? గొప్ప పేరుకు సంబంధించి విభిన్న ఉల్లేఖనాలు హదీసు పుస్తకాలలో వచ్చాయి. ఈ పరంపరలో ముస్నద్ అహ్మద్ గ్రంథంలోని రెండు ఉల్లేఖనాలు ఇక్కడ నకలు చేయడం జరిగింది.

**అనస్ బిన్ మాలిక్ కథనం ప్రకారం మహాప్రవక్త ముహమ్మద్ ఒక వ్యక్తి ఇలా**

**అంటుండగా విన్నారు. " ఓ అల్లాహ్! నేను నిన్ను అర్థిస్తున్నాను. నీ కొరకే స్తోత్రం ఉన్నది. నీవే ఆరాధ్యునివి. నీకు మరే భాగస్వామి లేడు. నీవు మహోపకారి. ఏ నమూనా లేకుండానే భూమ్యాకాశాలను నిర్మించావు. నీవు గౌరవనీయుడవు, పెద్దరికం నీదే". ఇది విని దైవ ప్రవక్త ఇలా అన్నారు. ఏ గొప్ప పేరుతో పిలిస్తే అల్లాహ్ జవాబిస్తాడో, ఏ గొప్ప పేరుతో వేడుకుంటే తప్పక ప్రతిఫలం ప్రసాదిస్తాడో అటువంటి గొప్ప పేరుతో నీవు అల్లాహ్ను అర్థించావు. -ముస్నద్ అహ్మద్ 3వ భాగం, పేజి నెం 120**

**అబ్దుల్లా బిన్ బురైద ఉల్లేఖనం ప్రకారం ఒక వ్యక్తి ఇలా చెబుతుండగా ముహమ్మద్ ప్రవక్త వారు విన్నారు. "ఓ అల్లాహ్! నేను నిన్ను అర్థిస్తున్నాను. నీవే అల్లాహ్ వి అని నేను సాక్ష్యమిస్తున్నాను. నీవు కాక మరి ఏ ఆరాధ్యుడు లేడు. నీవు ఏ ఆఖ?ర లేని వాడివి. నీకు ఏ సంతానం లేదు. నీవు ఎవరికి సంతనమూ కాదు. నీకు సరిసమనుడు ఎవ్వడూ లేడు". ఇది విని దైవ ప్రవక్త ఇలా అన్నారు. ఏ గొప్ప పేరుతో వేడుకుంటే తప్పక ప్రతిఫలం ప్రసాదిస్తాడో, ఏ మహోన్నత నామముతో వేడుకుంటే అల్లాహ్ స్వీకరిస్తాడో అటువంటి గొప్ప పేరుతో నీవు అర్థించావు. -ముస్నద్ అహ్మద్ 5వ భాగం, పేజి నెం 350**

ఈ రెండు ఉల్లేఖనాల్లోనూ అల్లాహ్ నామముతో పాటు మరెన్నో అతని గుణ నామములు కూడా వచ్చాయి. దీనిద్వారా ఇస్మే ఆజం (మహోన్నత పేరు) అంటే ఏదో ఒక ప్రత్యేక పేరు కాజాలదు అని నిరూపితమవుతుంది. ఒకవేళ ఇస్మే ఆజం ఏదో ఒక ప్రత్యేక పేరు అయ్యుంటే ప్రవక్త సహచరుడు చేసిన ఆ వేడుకోలులో కేవలం అదొక్క పేరే ఉండేది. కానీ ఈ వేడుకోలులో ఎన్నో పేర్లు స్పష్టంగా ఉన్నాయి.

ఇంత స్పష్టమైన సూచన ఉండి కూడా దేవుని ఏదో ఒక పేరును గొప్ప పేరుగా భావించడం, ఆ ఒక్క పేరుని వెతకడంలో నిమగ్నమవ్వడం నిస్సందేహంగా పొరపాటే అవుతుంది.ఏదో ఒక గొప్ప పదం ఇస్మే ఆజం (మహోన్నత పేరు) కాజాలదు. గొప్ప అర్థానిచ్చే ప్రతి పేరు ఇస్మే ఆజం (మహోన్నత పేరు) అవుతుంది.

వాస్తవం ఏమిటంటే ఇస్మే ఆజం (మహోన్నత పేరు) అంటే ఏదో ఒక పేరు కాదు. ప్రత్యేక ఉద్వేగంతో భాగ్యవంతునిని అర్థించే పేరు. ఇస్మే ఆజం అంటే కేవలం గొప్ప పేరు అని కాదు, గొప్ప స్థితి అని అర్థం. పైన పేర్కొన్న వేడుకోలులో ఆ సహాబీ పదే పదే వల్లించే ప్రార్థన పూర్వక పదాలను వినియోగించలేదు. భావోద్వేగాలు ఉవ్విళ్ళూరినపుడు నోటి నుండి వెలువడే ప్రత్యేక పదాల ద్వారా దైవాన్ని వేడుకోవటమే ఇస్మే ఆజం (మహోన్నత పేరు)తో భగవంతునిని అర్థించటం అవుతుంది. ఇస్మే ఆజం (మహోన్నత పేరు) వాస్తవానికి దైవిక స్థితితో ముడిపడి ఉంటుంది. ఉద్వేగం నిండిన పదాలతో భగవంతునిని వేడుకోవటమే ఇస్మే ఆజం (మహోన్నత పేరు) అవుతుంది.

## 16. ఒక వివరణ

పైన పేర్కొన్న హదీస్ లో ఒక ప్రవక్త సహచరుడు వేడుకోలు ప్రస్తావించడం జరిగింది. ఆ వేడుకోలును ప్రవక్త వారు ఇది ఇస్మే ఆజం (మహోన్నత పేరు) తో చేసిన వేడుకోలు అన్నారు. ప్రవక్త సహచరుడు ఆ వేడుకోలును అరబ్బీ భాషలో చేశారు. అందువల్ల జనాలు తెలిసో తెలియకో అరబ్బీ భాషలో చేయబడిన వేడుకోలే ఇస్మే ఆజం (మహోన్నత పేరు)తో చేసిన వేడుకోలు అని, అరబ్బేతర భాషలో చేసిన వేడుకోలు ఇస్మే ఆజం (మహోన్నత పేరు)తో చేసిన వేడుకోలు కాజాలదని భావించడం జరుగుతుంది.

ఇది సరైన ఆలోచనా విధానం కాజాలదు. వాస్తవం ఏమిటంటే, ఆ సహాబీ

తన మాతృభాష అయినందుకు అరబీలో వేడుకున్నారే గాని కేవలం అరబ్బీ భాషలో వేడుకోవాలనైతే కాదు. వేడుకోలు (దుఆ)ని కేవలం అరబీ భాషాకే పరిమితం చేయడం అసహజ విధానం అవుతుంది. హృదయ స్పందనలకు మారు పేరే వేడుకోలు. అంతే కానీ ఏదో ఒక భాషకి చెందిన వాక్యాల పేరు కాదు. ఆయా సమాజాల వారు మాట్లాడే భాషలోనే బోధించటం కోసం ప్రవక్తలను పంపడం జరిగిందని ఖురాన్లోని 14:1 తెలపడం జరిగింది. వేడుకోలు వ్యవహారం కూడా ఇంతే. ఏ విధంగానైతే సందేశ కార్యం సందేశ గ్రహితల మాతృభాషలో జరుగుతుందో, అదేవిధంగా వేడుకోలు కూడా వెదుకునే వ్యక్తి మాతృ భాషలోనే జరుగుతుంది.

ఈ విధమైనా భావన చాలా అవసరం. ఎందుకంటే వేడుకోలు (దుఆ)ను కేవలం అరబీ భాషకు ప్రత్యేకించటం లేదా కేవలం అరబీ భాషలో చేసిన వేడుకోలునే అత్యుత్తమమైనదిగా భావించటం వేడుకోలు లోని జీవాన్ని చిదిమి వేయటంతో సమానం. వేడుకోలు అంటే ఏవో కొన్ని పదాలను వల్లించడం కాదు. తపించి పోతున్న హృదయ స్పందన పేరే వేడుకోలు (దుఆ). ఇటువంటి వేడుకోలు ఎల్లవేళలా వ్యక్తి యొక్క మాతృభాషలోనే ఉద్భవిస్తుంది.

## 17. వేడుకోలు అంటే ఏమిటి?

వేడుకోలు ఎటువంటి సాంకేతిక ప్రక్రియ కాదు. అంతర్గతంగా చెలరేగిన తూఫానుకు బాహ్య స్వరూపమే వేడుకోలు. ఒక వ్యక్తి తన భగవంతుడి గొప్పతనాన్ని, పెద్దరికాన్ని కనుగొన్నప్పుడు అతను దేవుని ఉనికి గురించి యోచన చేస్తూ, దేవుడు తన పొరుగునే ఉన్నాడా ? అన్నంత తీవ్రంగా భావిస్తాడు. సహీహ్ బుఖారి గ్రంథంలోని ఒక హదీసులో చెప్పబడిన "మనిషి తన ఏకాంతంలో భగవంతుడిని తలచుకొని, ఆ తలంపు తీవ్ర ప్రభావంతో అతను కన్నీరు మున్నీరయ్యాడు". అన్న తుఫాను అనుభవం వ్యక్తిపై సంభవించినపుడు, అతను పరీక్షా ప్రపంచం గురించి యోచన చేస్తాడు, మరణం మరియు తీర్పు దినం గురించి క్షుణ్ణంగా అవగాహన

చేసుకుంటాడు, నరకాగ్ని కీలల భగభగలు, స్వర్గలోకాపు శాశ్వత దర్శనాలు వీక్షించే దైవిక స్థితి కి చేరుకుంటాడు.

ఇటువంటి తూఫాను క్షణాలలో అతని మనో  మస్తిష్కాలలో ఒక భూకంపం సంభవిస్తుంది. అతని కళ్ళలో దైవ భీతితో నిండిన సముద్రాలు ఉప్పొంగుతాయి. ఆలోచన సామర్థ్యం స్పష్టంగా అంతమై కేవలం అనుభూతి చెందే సామర్థ్యం మాత్రమే మిగులుతుంది. ఆ సమయంలో మనిషి తన ప్రభువును  విచక్షణ రహితంగా పిలవడం ప్రారంభిస్తాడు. అతనిలో దాగున్న దైవిక స్వభావం పదాల రూపంలో పొంగి పొరలుతుంది. ఇటువంటి తూఫాని  క్షణాలలో మనిషి నోటి ద్వారా వ్యక్తమయ్యేదే వేడుకోలు. ఇస్మే ఆజం (మహోన్నత పేరు) పరిభాషలో వ్యక్తమయ్యే వేడుకోలు ఇదే. ఇటువంటి వేడుకోలు ఎల్లవేళలా మాతృభాషలోనే వెలువడుతుందే గాని మరో భాషలో కాదు.

## 18. ఒక సంఘటన

ఒక వ్యక్తి తో నేను కలిసినప్పుడు అతను “నేను పదేళ్లుగా ఒక ప్రశ్నకు జవాబు వెతుకుతున్నాను. కానీ ఇంతవరకు నాకు దాని సమాధానం దొరకలేదు” అన్నాడు. నిన్ను అంతలా వేధిస్తున్న ప్రశ్న ఏంటి అని నేను అడిగాను. ఇస్మే ఆజమ్  ఏంటనేది తెలుసుకోవాలి నేను కోరుకుంటున్నాను, ఈ క్రమంలో నేను అనేక పుస్తకాలు చదివాను.  అనేక పండితులను, ధార్మిక మహనీయులను సంప్రదించాను.  కానీ ఇంతవరకు నాకు సంతృప్తికర సమాధానం దొరకలేదు.  ఇప్పుడు నేను మీ వద్దకు వచ్చాను.  మీకు వీలైతే నా ప్రశ్నకు సమాధానం తెలిపి నా సమస్యను దూరం చేయగలరు అన్నాడు.

నీది స్వయం కల్పిత సమస్య అని నేను అన్నాను.  ఇస్మే ఆజమ్ (మహోన్నత పేరు ) అంటే అదేదో  ఒక మాంత్రికుని మంత్రం మాదిరి ఏదో మంత్రం అని మీరు

ఊహించుకున్నారు. ఇప్పుడు ఆ మంత్రంలోని పదాలేవో తెలుసుకోవాలి అని కోరుకుంటున్నారు. కానీ ఇలా జరగటం అసాద్యం.

ఇస్మే ఆజం అనేది ప్రత్యేకించి ఒక పదం కాదు, అది ఒక స్థితి. గంభీరమైన స్థితిలో చేయబడిన వేడుకోలే ఇస్మే ఆజమ్ తో చేసిన దుఆ అవుతుంది. ఒక సాధారణ వేడుకోలును ఇస్మే ఆజమ్ తో చేసిన దుఆ గా మార్చే శక్తి మీ హృదయ స్థితికే ఉంది. భగవంతుని అనంత అస్తిత్వాన్ని తన పరిధిలోకి తీసుకొని ఇస్మే ఆజమ్ గా మరేందుకు మానవ పరిభాషలోని ఏ పదానికి అంతా శక్తి లేదు.

నేను ఇంకా ఇలా అన్నాను: మీలాగే మరో వ్యక్తి ఉండేవాడు అతను ఖజానా కోసం వెతుకుతున్నాడు. ఖజానా ఒక నిర్దిష్ట పర్వతం మీద ఉన్న రాజభవనంలో ఉందన్న విషయం అతను తెలుసుకున్నాడు. ఆ రాజభవనం గేటు తాళం వేసి ఉంది. ఆ తాళం మరే తాళం చెవితో తెరవబడదు. కానీ, ఒక మంత్రం ద్వారా అది తెరవబడుతుంది. అతను ఆ మంత్రాన్ని వేతకడం ప్రారంభించాడు. అలా వెతుకుతూ వెతుకుతూ ఒక ప్రదేశానికి చేరుకున్నాడు. అక్కడ ఒక సాధుతో అతనికి పరిచయం అయ్యింది. సాధూకి ఆ మంత్రం గురించి తెలుసు.

ఆ మంత్రమేదో తెలియజేయమని సాధువుని కోరుకున్నాడు. సాధువు అతనితో ఆ మంత్రమేదో తెలియజేసాడు. నువ్వు ఫలాన పర్వతం మీది ఎత్తైన ప్రదేశానికి వెళ్లు. అక్కడ నీకు రాజభవనం కనిపిస్తుంది. దాని గేటు మీద ఒక తాళం ఉంటుంది. దాని ఎదురుగా నిలబడి, ఓ సిమ్ సిమ్ తెరచుకో అని బిగ్గరగా చెబితే ఆ తాళం తెరవబడుతుంది. ఆ వ్యక్తి బయల్దేరాడు. సుదీర్ఘ ప్రయాణం తర్వాత గేటు వద్దకు చేరుకున్నాడు. కానీ అతను ఆ మంత్రం మరచిపోయాడు. అతను ఆ గేటు ముందు నిలబడి, ఓ టిం టిం తెరుచుకో, బం బం తెరచుకో, దం దం తెరచుకో అని సంబంధం లేని వేరే పదాలేవో పలుకుతున్నాడు. కానీ ఆ తాళం తెరుచుకోవడం లేదు. ఇంక అతను విసిగి వేసారి తిరిగి సాధువు వద్దకు వెళ్లి పోయి, జరిగిందంతా

చెప్పాడు. అది విని సాధువు "నీవు తప్పుడు మంత్రం చెబుతున్నావు. అందుకే తాళం తెరుచు కోవట్లేదు. మళ్లీ వెళ్లి ఓ సిమ్ సిమ్ తెరచుకో అని చెప్పు" అన్నాడు. ఈసారి ఆ మంత్రాన్ని అతను బాగా బట్టి పట్టాడు. మళ్లీ ఆ ప్రదేశానికి చేరుకున్నాడు. ఆ గేటు ముందు నిలబడి 'ఓ సిం సిం తెరుచుకో' అన్నాడు. వెంటనే ఆ తాళం తెరుచుకుంది.

అత్యధికులు ఇస్మే ఆజమ్ ను ఈవిధమైన మాయాజాల మంత్రం అనుకుంటుంటారు. ఈ ఆలోచన, చాలా తప్పుడు ఆలోచన. ఇస్మే ఆజం అనేది నిఘంటువు లోని ఏదో పదం కాదు. అది మనిషి అంతర్గత స్థితి కి మారుపేరు. నిజమైన దాసుడు గొప్ప మానసిక స్థితితో వేడుకుంటే అతనికి దైవదూతల సహాయం లభిస్తుంది. ఆ సందర్భంలో అతని నోటి వెంట ప్రత్యేకమైన పదాలు వెలువడుతాయి. ఇస్మే ఆజమ్ (మహోన్నత పేరు) తో వేడుకోవడం అంటే ఇదే. ఈ విధమైన వేడుకోలు దైవిక ప్రేరణ ద్వారా వెలువడుతుంది.

## 19. దేవుడు ఆమోదించే వేడుకోలు

నిజమైన వేడుకలు వ్యక్తి పూర్తి ఉనికి నుండి వెలువడుతుంది కానీ ఏవో కొన్ని నోటి మాటల ద్వారా కాదు. దేవుడిని అర్థించేవాడు ఎన్నటికీ నిరాకరించబడడు అన్నది వాస్తవం. అర్థించడం అంటే ఏదో ఒక పదాన్ని వల్లించడం కాదు. అసలైన మనిషి పూర్తి అస్తిత్వం లీనమైన అర్థింపే అసలైన అర్థింపు. ఒక వ్యక్తి నోటిమాటగా "ఓ దేవా! నన్ను నీ వాడిని చేసుకో"మని అంటూ ఉన్నప్పటికీ, ఆచరణాత్మకంగా అతను కేవలం తన అస్తిత్వంగానే ఉండిపోతే అది అతను అర్థించనే లేదు అనే దానికి నిదర్శనం. . అతని నోటివెంట ఏ పదాలు వెలువడినప్పటికీ, అతనికి ఏదైతే లభించిందో, వాస్తవానికి అదే అతను కోరుకున్నట్టు.

ఒక పిల్లాడు తన తల్లిని రొట్టెముక్క అడిగితే ఏ తల్లి కూడా అతని చేతిలో

రొట్టెకు  బదులు నిప్పులు పెట్టదు.  దేవుడు తన దాసుని పట్ల అందరికంటే ఎక్కువ దయామయుడు.  దేవుని తో మీరు నమ్రత కలిగిన వ్యక్తిత్వం ఇవ్వమని కోరుకుంటే, బదులుగా ఆయన క్రూరత్వాన్ని ఇవ్వడం ఎన్నటికీ జరగదు. మీరు భగవత్ స్మృతి కోరుకుంటే, దేవుడు మిమ్మల్ని పరధ్యానం పట్టించటం అస్సలు జరగదు. మీరు పరలోక చింతన కోరుకుంటే, ప్రాపంచిక వ్యామోహంలో  మిమ్మల్ని  పడవేయటం కించిత్ కూడా  జరగదు. మీరు భక్తి పూర్వక ధార్మికతను కోరుకుంటే, మిమ్మల్ని నామా మాత్రపు మతావలంభనలో తల మునకలు చేయటం ఎన్నటికీ జరగదు. మీరు సత్య మార్గం కోరుకుంటే, మిమ్మల్ని మార్గ భ్రష్టత్వం పట్టించడం ముమ్మాటికి జరగదు.

మీ జీవితంలో మీరు కోరుకుంటున్న వస్తువులు మీవద్ద  లేకపోవటం అన్నది మీరు ఇంతవరకూ వాటిని కోరుకోనేలేదు అనే  దానికి రుజువు అని చెప్పవచ్చు. మీరు పాలు కొనడం కోసం ఒక జల్లెడ  తీసుకుని వెళ్లారు అనుకోండి, మీరు డబ్బు ఖర్చు పెట్టినప్పటికీ ఉత్త  చేతులతోనే తిరిగి వస్తారు.  అదేవిధంగా మీరు వేడుకోలు వాక్యాలను వల్లింనప్పటికీ మీ  అసలు అస్థిత్వ దృష్టి మరో వస్తువు పై ఉంటే, మీరు కాంక్షించనే  లేదు కాబట్టి మీకు లభించలేదు అనటమె సరైనది. ఎందుకంటే, మీరు కోరుకున్నదేదీ  లభించకుండా ఉండదు.

ప్రళయ దినం నాడు ఒక దాసుడు భగవంతునికి ఎదురుపడి, అశ్రు నయనాలతో చూస్తూ, ఓ దేవుడా! నేను నిన్ను ఒక వస్తువుని అడిగాను. నీవు నాకది ప్రసాదించలేదు'' అని నిలదీయడం విశ్వ యజమాని గౌరవానికే తలవంపు.  దైవ సాక్షిగా ఇలా ఎన్నటికీ జరగదు.  విశ్వ యజమాని అయిన దేవుడు ప్రతి రేయింబవళ్ళు తన మొత్తం సంపదలను మీవద్దకు తీసుకొచ్చి ''నన్ను అర్థించేవాడు ఎవడు? నేను అతనికి ప్రసాదిస్తాను'' అని ప్రకటిస్తాడు.  దైవ ప్రసాదాలను పొందాలనుకున్న వ్యక్తి నిర్లక్ష్యంగా ఉంటే అందులో ఇచ్చేవాన్ని తప్పేముంది?

## 20. వేడుకోలు తలరాతను మారుస్తుంది

ఒక హదీసులో ఇలా వచ్చింది. ''విధి మరియు అదృష్టాలను మార్చే శక్తి దుఆ (వేడుకోలు)కి ఉంది'' (తిర్మీజీ -2139) . దేవుడు ఈ సృష్టి వ్యవస్థను కారణం (cause) మరియు పరిణామాల (effective) ఆధారంగా నిర్మించి, మనిషికి పూర్తి స్వేచ్ఛ నిచ్చాడు. . ఇప్పుడు మనిషి తన ఇష్టానుసారం ఆచరణలు చేయగలడు. దేవుడు నియమించిన కారణ పరిణామాల ఆధారంగా అతని అనుకూల లేక ప్రతికూల ప్రవర్తనను బట్టీ అతనికి మంచి లేదా చెడు ప్రతిఫలం లభిస్తుంది. ఈ వ్యవస్థ సంపూర్ణమైనదిగా నేను భావిస్తున్నాను. ఒక వ్యక్తి అతను నిర్మలుడు అయిన కానివ్వండి లేద కపటి అయిన కానివ్వండి, అతను ఈ వ్యవస్థను అనుభవించక తప్పదు. ఏ ఒక్క వ్యక్తి కోసం ఈ వ్యవస్థను రద్దు చేయటం జరగదు.

ఈ వ్యవహారంలో కేవలం ఒక మినహాయింపు ఉంది, అదే వేడుకోలు. ఏ వ్యక్తి అయిన స్వచ్ఛమైన వేడుకోలు చేస్తే, ఆ సమయంలో దేవుడు దానిని స్వీకరిస్తే, కారణ పరిణామాల వ్యవస్థలో దేవుడు జోక్యం చేసుకొని వేడుకునే వాడి మార్గం సుగమం చేస్తాడు. దుఆ (వేడుకోలు) తలరాత (destiny)ను మారుస్తుందంటే అర్థం ఇదే.

అయితే పదాల వల్లింపు దుఆ కాజాలాదు. అవి ఖురాన్లోని దుఆలు అయిన కానివ్వండి లేదా హదీస్ లోని దుఆలు అయిన కానివ్వండి, ఒకవేళ వాటిని కేవలం వల్లిస్తూ ఉంటే అవి కూడా ప్రభావవంతం కాజాలవు. విధిరాతను మార్చటానికి హృదయాన్ని చీల్చుకొని వెలువడే వేడుకోలు కావాలి. ఆ వేడుకోలు హృదయ చీలికకు స్వరం అవ్వాలి. అందులో మనిషి పూర్తి అస్తిత్వం లీనమవ్వాలి. ఈ విధమైన వేడుకోలు మనిషి వ్యక్తిత్వంలో భూకంపం సంభవించిన తర్వాత వెలువడుతుంది.

ఈ విధమైనా వేడుకోలు స్వీకరించ బడాలి అంటే మరో షరతు ఉంది. అదేమిటంటే, వేడుకునే వాడి హృదయం ఎంతగా ప్రక్షాళించబడాలి అంటే అతని

ఆలోచన విధానం దైవికం అవ్వాలి. ఇటువంటి వ్యక్తి భగవంతుని సన్నిధానంలో అంగీకృతం అయ్యే వేడుకోలే చేస్తాడు. భగవంతుని సంప్రదాయం ప్రకారం అంగీకరించబడని వేడుకోలు అతని నోటి వెంట ఎన్నటికీ వెలువడదు.

## 21. ప్రవక్త వేడుకోలు ఉదాహరణ

దైవ ప్రవకతలందరు ఇస్మే ఆజమ్ తో వేడుకోలు చేశారు. ఉదాహరణకి ప్రవక్త ముహమ్మద్ బదర్ యుద్ధ సందర్భంలో ఆయన రణభూమి పై దృష్టి సారించినపుడు బహుదైవారాధకుల శక్తి వంతమైన సైన్యానికి పోటీగా సంఖ్యాపరంగాను, యుద్ధ సామగ్రి పరంగాను  బలహీనమైన ఏక దైవారాధకుల సైన్యం నిలిచుంది. ఈ అసమానతను చూసి ప్రవక్త మనోభావాలలో ఉద్రేకం  జనించింది. ఆయన పూర్తి నిస్సహాయతతో సాష్టాంగంలో పడిపోయారు. ఆ సమయంలో వేడుకుంటూ ఆయన నోటి వెంట ఈ పదాలు వెలువడ్డాయి: "ఓ అల్లాహ్! ఒకవేళ ఇస్లాం అనుయాయులు అయిన ఈ సమూహాన్ని నాశనం చేస్తే, ఆ తర్వాత ఈ భూమిపై ఎప్పుడూ నీ ఆరాధన జరగదు." ఈ దుఆ కూడా దైవిక ఉద్వేగాల ఇస్మే ఆజం తో చేయబడిన వేడుకోలే. ఇది సంపూర్ణంగా స్వీకరించబడింది. బలహీన సైన్యం భగవంతుని సహాయంతో శక్తివంతమైన సైన్యాన్ని మట్టి కరిపించింది.

ఇస్మే ఆజమ్ తో వేడుకోలు కేవలం ప్రవక్తలకి మాత్రమే ప్రత్యేకించబడలేదు. ఈ వేడుకోలు సద్భాగ్యం ప్రతి దైవ దాసునికి లభిస్తుంది. ఏ వ్యక్తి అయితే ఈమాన్ (విశ్వాసం) మరియు ఇఖ్లాస్  (చిత్త శుద్ధి) ల ఉన్నత దైవిక ఉద్వేగాలతో దేవుని వైపు మరలుతాడో, అతనికి భగవంతుని సహాయంతో ఇస్మే ఆజమ్ తో వేడుకునే సద్భాగ్యం లభిస్తుంది. మనిషి  వేడుకునేటప్పుడు తన పూర్తి అస్తిత్వం భగవంతుని ప్రకాశంలో తేజరిల్లినట్టు అతనికి అనిపించడం  దీనికి  గుర్తు. ఆ సమయంలో అతను ఇదివరకెన్నడు ఊహించని పదాలను పలుకుతాడు. ఈ విధమైన గొప్ప వేడుకోలు చేసకునే భాగ్యం లభించినవారు చరిత్రలో ఎందరో ఉన్నారు.

## 22. వేడుకోలు ద్వారా సామీప్యం పొందటం

ఖురాన్లోని సూరె తౌబాలో కొందరు విశ్వాసుల గురించి ప్రస్తావించటం జరిగింది. తబూక్ యుద్ధ కాలం (హి.శ. 8) లో యుద్ధ ప్రకటన జరిగింది. కాబట్టి వారు అందులో పాల్గొనాలనుకున్నారు. అయితే అంతా సుదీర్ఘ ప్రయాణానికి కావాల్సిన సరంజామను సిద్ధపరచుకోవడం కోసం కావలసినంత డబ్బు వారి వద్ద లేదు. వారు సహాయం కోసం ప్రవక్త వద్దకి వచ్చారు. కానీ ప్రవక్త వారికి ఇవ్వటానికి ఏమి లేదన్నారు. ఈ సంఘటన గురించి ఖురాన్లోని ఒక వాక్యంలో ఈ క్రింది విధంగా తెలపటం జరిగింది.

**నీ వద్దకు వచ్చి, తమకు వాహనాలు సమకూర్చమని విన్న వించుకునే వారిపై కూడా ఎలాంటి ఆక్షేపణలకు ఆస్కారం లేదు. "మీకు ఇవ్వటానికి నా వద్ద ఏ వాహనమూ లేదు" అని నువ్వువారికి చెప్పినప్పుడు వారు దుఃఖవదనులౌతారు. వారి కళ్లల్లో నుంచి కన్నీరు ఉబికి వస్తుండగా (క్లిష్ట పరిస్థితిలో) ఖర్చు పెట్టడానికి తమ వద్ద ఏమీ లేనందుకువారు విలపిస్తూ తిరిగి వెళ్ళిపోతారు. -ఖురాన్ 9:92**

ఈ విశ్వాసులు తబూక్ యుద్ధంలో భాగస్వాములు కాలేకపోయారు. కానీ ఒక హదీసు ప్రకారం దేవుడి దృష్టిలో వారు యుద్ధంలో పాల్గొన్నవారిగా గుర్తించబడ్డారు. తబూక్ యుద్ధానంతరం తిరుగు ప్రయాణంలో ప్రవక్త వారు తన సహచరులతో ఇలా అన్నారు.

**మదీనాలో కొందరు ఇలాంటి వ్యక్తులు కూడా ఉన్నారు. మీరు ప్రయాణంలో ఉన్నప్పుడు, మీరు ధనాన్ని ఖర్చు పెట్టినపుడు, మీరు లోయల గుండా ప్రయాణించినపుడు వారు మీతో పాటే ఉన్నారు.**

**-ముస్నద్ అహ్మద్, 3 వ భాగం, పేనెం.103**

ఆ మదీనాలో ఉన్న వారికి దొరికిన ఈ బహుమానం చాలా విచిత్రమైనది. ఎందుకంటే, వారు ఏ ఆచరణ చేయకపోయినప్పటికి ఆచరణ చేస్తే వచ్చే బహుమానం వారికి లభించింది. ఈ ప్రత్యేక బహుమానం వారు ఇస్మే ఆజమ్ (భగవంతుని మహోన్నత పేరు)తో చేసిన వేడుకోలు ఆధారంగా లభించింది అని నా యోచన ద్వారా నాకు అనిపిస్తుంది.

వారు ఏకాంతంలో ఈ విధంగా రోధించి వేడుకొని ఉంటారని నాకు అనిపిస్తుంది: ఓ దేవుడా! ఇతరులకు నీవు ఇచ్చిన బహుమాణం నీ న్యాయ దక్షత ఆధారంగా ఇచ్చావు. ఆ బాహుమానాన్ని నాకు నీ కారుణ్య ఆధారంగా ప్రసాదించు. నీవు ఇతరుల కోసం ఏ వస్తువులనైతే వారి ఆచారణలకు ప్రతిగా నిర్ణయించావో ఆ వస్తువులను నాకు నా వేడుకోలుకు ఫలితంగా ప్రసాదించు. నీవు హక్కుదార్లయినందుకు వేటినైతే ఇతరులకు బహుకరించావో, నేను అర్థిస్తున్నందుకు వాటిని నాక్కూడా బహుకరించు. నీవు ఇతరులకు దేనినైతే వారి సామర్థ్యానికి ప్రతి ఫలంగా ఇచ్చావో, దానిని నా నిస్సహాయతకు బదులుగా ప్రసాదించు. నీవు ఇతరులకు ఏ వస్తువులనైతే వారు బలవంతులైన విశ్వాసులు అయినందుకు ఇచ్చావో, అవే వస్తువులను నాకు శక్తి హీనుడైన విశ్వాసిని అయినందుకు ప్రసాదించు. ఎందుకంటే, ''శక్తి హీనుడైన విశ్వాసికి కూడా శుభం'' ఉందని నీ సందేశ హరుడు మాకు తెలియజేశారు. (సహీహ్ ముస్లిం, కితాబుల్ ఖద్ర్)

## 23. ఇస్మే ఆజమ్ గురించిన జ్ఞానం భగవంతునికి మాత్రమే ఉంది

ఇస్మే ఆజమ్ (మహోన్నత పేరు) అస్మాఏ హుస్నా (భగవంతుని సుందర నామాలు)కాక మరో పేరు కాదు, అది ఆ నామాలలోనే ఇమిడి ఉంది. వేడుకునే వాడు అసాధారణ ఉద్వేగంతో అస్మా ఏ హుస్నా లో నుండి ఏ పేరును వినియోగించిన అది ఇస్మే ఆజమ్ (మహోన్నత పేరు) అవుతుంది. మొర పెట్టుకునే వాడి మహోద్వేగమే అస్మా ఏ హుస్నా లో నుండి ఏ పేరునైన ఇస్మే ఆజమ్ (మహోన్నత పేరు) చేసేస్తుంది.

ఇస్మే ఆజమ్ అదేదో అనిర్వచనీయ మంత్రజాలం కాదు, అది పూర్తిగా ఒక సుపరితిచిత వాస్తవం. వేడుకునే వాడు ఇస్మే ఆజమ్ తో భగవంతుడిని మొరపెట్టుకున్నాడు అన్న సంగతి అతనికి తెలియనఖ?రలేదు. ఏ పేరును అయిన ఇస్మే ఆజమ్ స్థాయిని కల్పించేది భగవంతుడి స్వీకృతియే. ఇస్మ్ అంటే ఎరుకలో ఉన్న ఒక సాధారణ పదం. కానీ, ఏ పేరైన ఇస్మే ఆజమ్ అవ్వడం అన్నది ఆసాంతం అంతర్గత స్పిరిట్ పై ఆధారపది ఉంటుంది. ఎందుకంటే, అంతర్గత స్పిరిట్ జ్ఞానం కేవలం అల్లాహ్ కు మాత్రమే ఉంది. కాబట్టి తన ఏ దాసుడు ఎప్పుడు ఇస్మే ఆజమ్తో మొరపెట్టుకున్నాడు అన్న సంగతి కేవలం అల్లాహ్కు మాత్రమే తెలుస్తుంది. ఇస్మే ఆజం తో వేడుకునే సద్భాగ్యం ఏ అదృష్టవంతుడికి లభించింది అన్నది కేవలం ప్రళయదినం నాడు మాత్రమే బహిర్గతం అవుతుంది అన్నది వాస్తవం. ఈ వ్యవహారంలో మనం ఏ అభిప్రాయం వ్యక్తం చేసిన అది కేవలం మన ఊహ ఆధారంగా మాత్రమే చెప్పగలం. నిజమైన జ్ఞానం ఆధారంగా అభిప్రాయం చెప్పగలిగే వారు ఎవరూ లేరు.

## 24. భగవంతుడికి భక్తుడికి మద్యలో

దేవుడు మనిషి కోసం తన పేర్లను అస్మా ఎ హుస్నా గా పరిచయం చేయడం మనిషి కోసం కారుణ్యపు ద్వారాలను తెరవడంతో సమానం. అస్మా ఎ హుస్నా భగవంతుడికి , భక్తుడికి మద్య ఉన్న అనుసంధాన విషయాలను (meeting points) తెలియజేస్తాయి. ఆ అనుసంధాన విషయాల ద్వారా దాసుడు భగవంతుడితో సామీప్యం ఏర్పరచుకుంటాడు. ఒకవేళ దాసుడి స్పిరిట్ అత్యధికం అయినట్లైతే, తన స్మరణ, వేడుకోలులలో ఇస్మే ఆజమ్ ను వినియోగించుకునేంత సమర్థుడు అవుతాడు. అంటే, ఏ విధంగానైతే స్విచ్ వేసిన వెంటనే బల్బ్ వెలుగుతుందో, ఆ విధంగానే ఇస్మ్ లేదా పేరును వినియోగించటం ద్వారా దైవిక సంబంధం ఉన్నాఫలంగా ఏర్పడుతుంది.

ఇది అనిర్వచనీయ వ్యవహారం కాదు. ఇదొక స్వాభావిక నియమం. దీనిని

స్వయంగా మనుషుల నడుమ ఉన్న సంబంధాలను అధ్యయనం చేయడం ద్వారా అర్థం చేస్కోవచ్చు.

## 25. వేడుకోలు - సూపర్ వేడుకోలు

దుఆ (వేడుకోలు) లేదా భగవంతునికి మొర పెట్టుకునే రెండు విధానాలు ఉన్నాయి. అందులో సాదా సీదా గా కొన్ని నిర్ణీత పదాలను వల్లించి భగవంతుడిని అర్థించటం ఒకటి. రెండో విధానం ఎటువంటిదంటే, అందులో వాడే పదాలు, మొర పెట్టుకునే విధానం ఏ విధంగా నైతే మొరపెట్టుకునే వాడి స్వంత వ్యవహారం అవుతుందో, ఆ విధంగానే అది భగవంతునికి స్వంత వ్యవహారం అవుతుంది. దీనినే సూపర్ వేడుకోలు అనటం జరుగుతుంది. మొదటి వేడుకోలు ఆనవాయితీ వేడుకోలు (traditional dua) అయితే, రెండో విధానం సృజనాత్మక వేడుకోలు (creative dua) అవుతుంది. ఇంగ్లీషులో మొదటి విధానాన్ని రిక్వెస్ట్ (request) చేయటం అని, రెండో విధానాన్ని ఇన్వోక్ (invoke) చేయడం అనబడుతుంది.

The Almighty God was invoked by his call

వేడుకోలుకు, ఇస్మే ఆజమ్ (మహోన్నత పేరు) తో చేసే వేడుకోలుకు తేడా ఇదే. దుఆ ఒక సాధారణ వేడుకోలు మాత్రమే గాని ఇస్మే ఆజమ్ తో చేసే దుఆ ఒక సూపర్ వేడుకోలు. ఈ సూపర్ దుఆ గురించి క్షుణ్ణంగా అర్థం చేసుకోవటం కోసం మేము ఇక్కడ ఒక ఒక సంఘటన నకలు చేయదలిచాను.

## 26. ఒక సంఘటన

ఇది రాంపూర్ (యు. పి.) కి చెందిన సంఘటన. తనకు సైకిల్ కొనివ్వమని ఒక అబ్బాయి తన తండ్రితో అన్నాడు. ఆ తండ్రి సంపాదన చాలా తక్కువగా ఉంది. అతను సైకిల్ కొనే స్థితిలో లేడు. కాబట్టి ఆ విషయం దాటవేశాడు. కొడుకు పదే

పదే  అడుగుతున్నాడు. తండ్రి ప్రతీసారి నిరాకరిస్తున్నాడు. చివరికి ఒక రోజు కొడుకుని గద్దిస్తూ ఇలా అన్నాడు. ‘‘నేను సైకిల్ కొనలేనని నీతో చెప్పినా కదా! మరోసారి నీవు ఆ ప్రస్తావన తీసుకు రావద్దు. లేదంటే నిన్ను కొడతాను’’.

ఇది విని కొడుకు కండ్ల నీళ్ళు  తిరిగాయి. అతను కొద్దిసేపు మౌనంగా ఉ న్నాడు. ఆ తర్వాత రోధిస్తూ ఇలా అన్నాడు. ‘‘నీవే మా తండ్రివి. నీకు కాకపోతే ఎవరికి అడుగుతాను’’? ఈ వాక్యం తండ్రిని తల్లడిల్ల జేసింది. ఉన్నటుండి  అతని ప్రవర్తనలో మార్పు వచ్చింది. అతనిలా అన్నాడు. ‘‘సరే బేటా! కొంచెం ఓపిక పట్టు. నేను నీకోసం రేపే ఒక సైకిల్ కొంటాను’’. ఇలా అంటుండగా తండ్రి కండ్లలో కూడా నీళ్ళు తిరిగాయి. మరుసటి రోజు డబ్బులు సమకూర్చుకొని తన కొడుకు కోసం కొత్త సైకిల్ కొన్నాడు.

కొడుకు ఒక మాట  చాలా స్పష్టంగా చెప్పాడు. కానీ, ఆ మాట  విలువ అతని ప్రాణంతో సమానం. అందులో అతని పూర్తి అస్తిత్వం ఇమిడి ఉంది. ఆ పదానికి అర్థం ఆ కొడుకు తాను పూర్తి నిస్సహాయునిగా తన సంరక్షకుడి ముందు వ్యక్తమయ్యాడు.  ఈ మాట చెప్పి తనని తాను ఒక పాయింట్ మీద నిలబెట్టాడు. ఆ పాయింట్ వద్ద అతని వినతి ఏ  విధంగానైతే అతని సొంత  సమస్యో  అతని సంరక్షకుని కోసం కూడా అంతే  సొంత సమస్య.  కొడుకన్న మాట ఆ తండ్రిని ఒక సున్నితమైన ప్రశ్నతో కలచి వేసింది. ఒకవేళ అతను తన కుమారునికి సైకిల్ కొనివ్వకపోతే అతని పితృత్వమే (fatherhood) అనుమానాస్పదం అయిపోతుంది.

భగవంతుని అనుగ్రహాలు దాసుని పై ఉప్పొంగేలా చేసే  వేడుకోలు ఏమిటన్నది ఈ సంఘటన ద్వారా అర్థం చేస్కోవచ్చు. ఇది బట్టీ పట్టిన పదాలను వల్లించటం కాదు. దీనికి ఏ విధమైన పాఠ్య ప్రణాళిక కూడా లేదు. దాసుడు తన సర్వస్వాన్ని ధారపోసేలా  చేసే వేడుకోలిది. భూమ్యాకాశాలు సైతం ఓర్వలేని  నిస్సహాయత యొక్క బిందువు దాసుని కంటి వెంట రాలి పడినపుడు, ఆ  దాసుడు భగవంతునికి

ఎంతలా చేరువ అవుతాడంటే, అర్థించేవాడు, ప్రసాదించేవాడు ఇద్దరూ పోలీకకు అతీతంగా ఒకే త్రాసు మీదికి వచ్చేస్తారు. ఈ వేడుకోలు ఒక వ్యక్తిత్వం యొక్క పెగిలిన స్వరమే గాని కేవలం ఒక నిఘంటువులోని పదం కానప్పటి ఘడియ. ఆ సమయంలో భగవంతుని అనుగ్రహాలు దాసునీపై కుండపోతగా వర్శిస్తాయి. దాస్యత్వం, దైవత్వం రెండూ ఒకదానితో మరొకటి రాజీ అవుతాయి. సర్వ శక్తిమంతుడు,అత్యంత నిస్సహాయుడిని తన కౌగిలిలోకి తీసుకుంటాడు.

ఈ సంఘటన పై దృష్టి పెట్టినట్లయితే ఇందులో రెండు రకాల వేడుకోలుల ఉదాహరణలు కనిపిస్తాయి. పై వృత్తాంతంలోని కుమారుడు మొదటిసారి అతని తండ్రితో సైకిల్ కొనివ్వమని అడిగినపుడు అతను కేవలం సాధారణ వేడుకోలు చేసినట్టు. కానీ, రెండోసారి అతను రోధిస్తూ నీవే మా తండ్రివి, సైకిల్ గురించి నిన్ను కాకపోతే ఎవరిని అడుగుతాను అన్నప్పుడు ఆ బాలుని నోటి వెంట వెలువడిన మాటలు సూపర్ వేడుకోలు చేసినట్టు. మొదటి రకం మాటలతో తండ్రి పై ఏ విధమైనా ప్రభావం పడలేదు. కానీ, రెండో రకం మాటలు తండ్రిని కరిగించేశాయి. అవి అతడిని వెంటనే సైకిల్ కొనేందుకు సిద్ధపడేంతగా ప్రభావితం చేశాయి.

ఈ ఉదాహరణ ద్వారా సాధారణ వేడుకోలుకి మరియు ఇస్మే ఆజమ్ (భగవంతుని మహోన్నత పేరు)తో చేసే వేడుకోలుకి తేడాను అర్థం చేసుకోవచ్చు. సాధారణ దుఆ అంటే వేడుకోలుకి కి చెందిన కొన్ని పదాలను నోటితో వల్లించటమే. కానీ, ఇస్మే ఆజమ్ (భగవంతుని మహోన్నత పేరు)తో చేసిన వేడుకోలే సూపర్ వేడుకోలు అవుతుంది. ఈ విధమైనా వేడుకోలు దౌర్జన్యానికి గురైన వ్యక్తి చేసే వేడుకోలు మాదిరి ఇది స్వయంగా భగవంతుడినే కుదిపి వేస్తుంది. దౌర్జన్యానికి గురైయన్ వ్యక్తి చేసే వేడుకోలు గురించి హదీసులో ఈ క్రింది విధంగా వచ్చింది.

**పీడితుని వేడుకోలు నేరుగా స్వర్గానికి చేరుకుంటుంది. ఆకాశ ద్వారాలు దాని కోసం తెరచుకుంటాయి. ఆ పీడితుని వేడుకోలు గురించి సర్వ శక్తిమంతుడు**

**అయిన అల్లాహ్ ఇలా సెలవిస్తున్నాడు. "నా గౌరవం సాక్షిగా, అతని వేడుకోలును నేను ఖచ్చితంగా స్వీకరిస్తాను. అతి త్వరలో సహాయ పడతాను.**

**-ముస్నద్ అహ్మద్: 8043**

దుఆ మరియు సూపర్ దుఆ కు తేడా పదాలలో కాదు, వేడుకునే వాడి అంతరంగ స్పిరిట్ (inner spirit) లో ఉంది. ఒక వేడుకలు సాధారణ వేడుకోలు అవుతుందా లేక సూపర్ వేడుకోలు అవుతుందా అనేది వాస్తవానికి వేడుకునేవాడి అంతరంగ పరిస్థితి పై ఆధారపడి ఉంటుంది.

## 27. రెండు ఉదాహరణలు

ఈ విషయం అర్థం చేసుకోవడం కోసం రెండు రకాల ఉదాహరణలు ఇక్కడ నకలు చేయడం జరుగుతుంది. ఒక వ్యక్తి ఖురాన్లోని దుఆ (వేడుకోలు)ల పుస్తకం ఒకటి బజార్లో కొనుక్కున్నాడు. అందులో కొన్ని దుఆ లు ప్రింటై ఉన్నాయి. అతను వాటిని నేర్చుకునోని నమాజులో చదువుకుంటున్నాడు. ఉదాహరణకు ఈ క్రింది దుఆ.

**"ప్రభూ! మాకు ప్రపంచంలోనూ మేలును ప్రసాదించు, పరలోకంలో కూడా మేలును ప్రసాదించు. ఇంకా మమ్మల్ని నరకాగ్ని శిక్ష నుండి కాపాడు"**

**-ఖురాన్2: 201**

ఇప్పుడు సూపర్ దుఆ కు ఒక ఉదాహరణ చూడండి. నేటికీ మూడున్నర వేల ఏండ్లకు పూర్వం ఈజిప్ట్ దేశాని బహుదైవరాధకుడైన రాజు పరిపాలించేవాడు. అతని బిరుదు ఫిరౌను. ఆ కాలంలో హజరత్ మూసా (అ) ఆవిర్భావం జరిగింది. ఆయన ఏకేశ్వరోపాసన వైపు పిలుపునిచ్చారు. ఫిరౌను హజరత్ మూసకు వ్యతిరేకి అయ్యాడు. కానీ అతని సతీమణి ఆసియా బిన్త్ ముజాహీమ్ హజరత్ మూసా పిలుపుకు ప్రభావితమై విశ్వసించింది.

పురాతన కాలం ప్రకారం ఇది సాధారణ విషయం కాదు. రాజు మతాన్నే ప్రజలు అనుసరించే రోజులవి. ఆ రోజుల్లో స్టేట్ రిలీజియన్ ను అనుసరించటం రాజకీయ విధేయతకు నిదర్శనం. స్టేట్ రిలీజియన్ కు విరుద్ధంగా మరో రిలీజియన్ ను అనుసరించే వ్యక్తి తిరుగుబాటు దారునిగా పరిగణించబడేవాడు. తిరుగుబాటు దారునికి విధించే శిక్షనే అతనికి విధించటం జరిగేది. నేడు మనం మత స్వేచ్ఛ ఉన్న వాతావరణంలో జీవిస్తున్నాము. కానీ పురాతన కాలంలో కొన్ని వేల సంవత్సరాల వరకు ప్రపంచంలో మతపరమైన హింస (religious persecution)వ్యవస్థ కొనసాగేది.

ఈ నేపథ్యంలోనే ఫిరౌను ఆసియా ను మరణ శిక్షను విధించాడు. ఆ సమయంలో ఆసియా నోటి నుండి ఈ క్రింది దుఆ (వేడుకోలు) వెలువడింది అని ఖురాన్ తెలుపుతుంది.

**“నా ప్రభూ! నా కోసం నీ దగ్గర స్వర్గంలో ఒక గృహాన్ని నిర్మించు.”**

**-ఖురాన్ 66 :11**

ఆసియా చేసిన ఈ వేడుకోలును దాని నేపథ్యం వెలుగులో చూసినట్లయితే ఆసియా ఇలా అన్నది. ‘‘ఓ నా ప్రభూ!నేను నీకోసం ఈ లోకంలో రాజా భావనం వదులుకున్నాను. నువ్విపుడు శాశ్వత పరలోకంలో నాకోసం నీ పొరుగులో ఒక భవనం నిర్మించు.’’

I sacrifice my seat in the palace of worldly
King, O Lord, give me a better seat in your
Neighbourhood in the world hereafter.

ఆసియా చేసిన ఈ వేడుకోలు గురించి పలువురు ధార్మిక పండితులు ‘‘ఇది ఎంతో శ్రేష్టమైన వేడుకోలు’’ అన్నారు. సఫ్వత్ తఫాసిర్ , 3 వ భాగం, పే.నెం. 412

ఈ వేడుకోలు నిస్సందేహంగా ఒక సృజనాత్మక వేడుకోలు. ఆసియా బిన్త్ ముజాహీమ్ ముందు రెండు విషయాల నడుమ రేమపిక చేసుకోవాల్సి ఉంది. రాజా భవనంలో జీవించటం కోసం ఫిరౌను యొక్క బహుదైవారాధన మతం పై స్థిరపడటం. లేదా భగవంతుని ఏకేశ్వర మతం కోసం క్రూరమైన చావుకు ఎదురెళ్లడం. ఆసియా యొక్క దైవిక అవగాహన (మారిఫత్) ఎంత లోతుగా ఉందంటే, నిర్ణయం తీసుకోవటం కోసం ఒక్క క్షణమైన ఆలస్యం చేయలేదు. తను సత్యం కోసం ప్రాపంచిక తాత్కాలిక రాజా భవనాన్ని వీడి, భగవంతుని శాశ్వత స్వర్గాన్ని పొందాలని ఎంచుకుంది. ఆ ఎంపికకు మూల్యంగా ఆమె ను చంపిన సరే లేదా శిలువ వేసినా సరే.

ఈ పూర్తి నేపథ్యం వెలుగులో చూసినట్లయితే, ఆసియా బిన్త్ ముజాహీమ్ చేసిన వేడుకోలు నిస్సందేహంగా సూపర్ వేడుకోలు. అది తక్షణమే స్వీకరించబడింది. ఒక ఉల్లేఖనంలో ఆసియా కు మరణం కంటే మునుపే ఆమె ఉండబోయే భవనం చూపించటం జరిగింది. ఆసియా మరణించే సమయంలో ఆమె ముఖంపై సంతృప్తికరమైన చిరునవ్వు స్పష్టంగా కనిపించింది.

ఆసియా బిన్త్ ముజాహీమ్ చేసిన ఈ వేడుకోలు ఖురాన్లో నకలు చేయబడింది. అది కేవలం ఒక వ్యక్తి చేసుకున్న వేడుకోలు కాదు, అదొక ప్రాతినిధ్య వేడుకోలు. వాస్తవంఏమిటంటే, ప్రతి స్త్రీ పురుషుడు ఈ విధంగానే వేడుకోవాలి. ప్రతి స్త్రీ పురుషుడు ఇదే దశ నుండి దాటి వెళ్ళాలి. ప్రతి స్త్రీ పురుషుడు త్యాగం చేసే స్థాయి కి చేరుకొని ఇలా అనాలి. ''ఓ భగవంతుడా! నేను నీ ధర్మం కోసం ప్రాపంచిక విషయాలను వదులుకున్నాను. ఎందుకంటే నీవు మరో జీవతంలో అంతకన్నా శ్రేష్టమైన బహుమానం ప్రసాదించాలని''. ప్రళయ దినం నాడు వారు దేవుని కోసం ఇహలోకపు తాత్కాలిక స్వర్గాన్ని వదులుకున్నారు. కాబట్టి ఇప్పుడు వీరిని ఎంతో శ్రేష్టమైన పరలోకపు స్వర్గంలో ప్రవేశింపజేయండి. ఎందుకంటే వారు అందులో శాశ్వతంగా సంతోషాలతో ,

అనుకూలతతో జీవితం గడపాలి. మరియు వారెప్పుడూ విసుగు చెందకూడదు. అని ప్రకటన చేయబడేది ఇలాంటి స్త్రీ పురుషుల గురించే.

## 28. ఇస్మే ఆజం (మహోన్నత నామము) ఒక సజీవ అనుభవం

ఇస్మే ఆజమ్తో వేడుకోవటం దైవిక ప్రేరణ తోనే జరుగుతుంది. ఇస్మే ఆజమ్ కంటే మునుపు కైఫియతే ఆజమ్ (దైవిక స్థితి)లో జీవిస్తున్న వ్యక్తి కి మాత్రమే ఈ సద్భాగ్యం లభిస్తుంది. ఇస్మే ఆజమ్ తో వేడుకోలు వ్యవహారం అనిర్వచనీయమైనది కాదు. అది వాస్తవానికి సత్యాన్వేషి అయిన ఒక వ్యక్తికి భగవంతుని రూపంలో సత్యం లభిస్తే అతని పరిస్థితి ఖురాన్లో చెప్పబడినట్లు ఈ విధంగా ఉంటుంది.

**మృతుడుగా ఉన్న ఒక వ్యక్తికి మేము జీవితం ప్రసాదించి, అతనికి జ్యోతి నొసగగా, దానిని పుచ్చుకుని అతను జనుల మధ్య సంచరిస్తున్నాడు.**

**-ఖురాన్ 6 : 122**

ఇలాంటి వ్యక్తి పరిస్థితి ఎలా ఉంటుందంటే, అతను అల్లాహ్ యొక్క అత్యధిక స్మరణ (జిక్రే కసీర్)లో జీవిస్తాడు. (33:41). అంటే ప్రతి నిమిషం భగవంతుడిని తలచుకోవడం, ప్రతి క్షణం భగవంతుడి గురించి యోచన చేయడం, ఎల్ల వేళలా భగవంతుని ప్రత్యక్షతలు అనుభవించటం. ఇటువంటి వ్యక్తి ఇస్మే ఆజమ్ తో వేడుకోవటానికి ఒక సంసిద్ధ మనస్తత్వం (prepared mind)అవుతాడు. ఒక ప్రత్యేక సందర్భం అతని జీవితంలో ఎదురైనపుడు అతనిలో దాగున్న దైవిక భావోద్వేగాలు ఒక సుడిగాలీలా ఉబికి వస్తాయి. ఆ సమయంలో అతను ప్రత్యేకమైన ప్రేరేపిత పదాలలో భగవంతుడిని మొరపెట్టుకుంటాడు. ఒక సంసిద్ధ హృదయంతో వెలువడే ఈ విధమైనా ప్రేరేపిత వేడుకోలు మరో పేరే ఇస్మే ఆజమ్ (మహోన్నత నామము) తో భగవంతుడిని మొరపెట్టుకోవడం.

## 29 . ఒక పుణ్యాత్మురాలి గాథ

పైన పేర్కొన్న విధంగా ఫిరౌను భార్య ఆసియా బిన్త్ ముజాహీమ్ హజరత్ మూసా ధర్మాన్ని రహస్యంగా విశ్వాసించారు. ఈ విషయం తెలుసుకున్న ఫిరౌను అగ్గి మీద గుగ్గిలం అయ్యాడు. ఆమె మరణ శాసనం చేశాడు. ఆ సమయంలో ఆసియా నోటి వెంట ఒక వేడుకోలు వెలువడింది. ఆ వేడుకోలు ఖురాన్లో ఈ క్రింది విధంగా ఉంది.

ఇది ఇస్మే ఆజం తో చేసిన వేడుకోలు. ఇది ఇస్మే ఆజమ్ (భగవంతుని గొప్ప పేరు) యొక్క ఆత్మను పూర్తిగా కలిగి ఉన్న వేడుకోలు. ఆసియా ఈ వేడుకోలు చేసినపుడు దైవ దూతల ద్వారా పరలోక జీవితంలో లభించే స్వర్గపు గృహం ఆవిడకు మరణం కంటే మునుపే చూపించటం జరిగిందని కొన్ని ఉల్లేఖనాలలో తెలియజేయటం జరిగింది. (అల్ ఖుర్తుబి 18వ భాగం, పే. నేం.203)

ఆకస్మికంగానో, యాదృచ్ఛికంగానో ఈ దుఆ (వేడుకోలు) ఆసియా నోటి వెంట వెలువడలేదు. ఆమె గత జీవితంలో ఎదురైన అనుభవాల ప్రతిఫలం ఆ వేడుకోలు. ఈ వేడుకోలుకు మునుపే ఆవిడ సంసిద్ధ వ్యక్తిత్వమయ్యింది. ముందు నుండే ఆమె జిక్ర్ (స్మరణ), దుఆ (వేడుకోలు)ల ప్రత్యేక ఘడియలలో జీవిస్తుంది. దాని ఫలితంగానే ఫిరౌను దౌర్జన్యం తలపెట్టినపుడు ఆమె నోటి వెంట పైన ప్రస్తావించిన దైవిక పదాలు సహజంగానే వెలువడ్డాయి.

## 30. ఒక చారిత్రక ఉదాహరణ

సుల్తాన్ అబ్దుర్రహ్మాన్ నాసిర్ (మరణం క్రీ. శ. 961) స్పెయిన్ దేశానికి చెందిన ఒక ముస్లిం రాజు. అతను పాతికేండ్లు శ్రమించి ఖుర్తుబ వద్ద ఒక సుందరమైన రాజా భవనం కట్టించాడు. ఈ భావనం నాలుగు మైళ్ళ పొడవు, మూడు మైళ్ళ వెడల్పు తో కట్టించబడింది. ఆ రాజ భావనానికి అతను 'అజ్- జహరః' అని పేరు

పెట్టాడు. కానీ, అత్యంత సువిశాలంగా ఉండటం చేత దాని పేరు 'ఖిసరుజ్జహ్రా' (జహ్రా రాజ భవనం) కు బదులు 'మదీనతుజ్జహ్రా' (జహ్రా నగరం)అని పిలవటం జరిగింది.

చక్రవర్తి అబ్దుర్రహ్మాన్ నాసిర్ కు ఎత్తైన కట్టడాల మీద ఎక్కువ ఆసక్తి ఉండేది. అతను 'అజ్- జహర' పేరుతో ఒక బస్తీ నిర్మించి అందులో శ్రేష్ఠమైన రాజాభవనం నిర్మించాడు. ఈ నిర్మాణాలలో ఆ రాజు ఎంతగా లీనం అయ్యేడంటే ఆయన వరుసగా మూడు శుక్రవరాలు మసీదుకు రాలేక పోయాడు. నాలుగవ శుక్రవారం ఆయన మస్జిద్ కి వెళ్ళినపుడు ఆయన సమక్షంలో ఖాజీ మున్జర్ (మరణం క్రీ. శ. 966) ఆ జుమా ప్రసంగంలో పేరు తీసుకోకుండానే రాజుని తీవ్రంగా విమర్శించాడు.

ఖాజీ (ప్రధాన న్యాయ మూర్తి) మున్జర్ ఆ ప్రసంగంలోన ఎత్తైన కట్టడాలు కట్టటం మరియు పరలోకం పట్ల ఎరమపాటుకి గురవ్వటం గురించి వాగ్దానాలు చేయబడిన ఖురాన్ వాక్యాలు పఠించాడు. ఉదాహరణకి

**ఏమిటీ, మీరు ఎత్తయిన ప్రతి స్థలంలోనూ ఏమీ ప్రయోజనం లేని ఒక స్మారక కట్టడాన్ని నిర్మిస్తారా? మీరు ఇక్కడే శాశ్వతంగా ఉంటామన్నట్లు అపురూపమైన (పటిష్టమైన) భవనాలను నిర్మిస్తున్నారే! మీరు ఎప్పుడు, ఎవరిని పట్టుకున్నా చాలా దౌర్జన్య పూరితంగా పంజా విసురుతున్నారే!? కనుక, మీరు అల్లాహ్‌కు భయపడండి. నా విధానాన్ని అనుసరించండి. -ఖురాన్ 26: 128-131**

**తన కట్టడాన్ని దైవభీతి, దైవప్రసన్నతల పునాదిపై కట్టిన వాడు ఉత్తముడా? లేక కూలిపోవటానికి సిద్ధంగా ఉన్న ఏదైనా లోయ యొక్కడొల్ల అంచున తన కట్టడాన్ని కట్టినవాడు ఉత్తముడా? అటు పిమ్మట అది అతనితోపాటే నరకాగ్నిలోపడి పోయింది. ఇలాంటి దుర్మార్గులకు అల్లాహ్ సన్మార్గం చూపడు. (తమ మనసుల్లోని) అనుమానం మూలంగా వారు కట్టిన ఆ కట్టడం నిత్యం వారి**

**హృదయాలను (ముల్లు మాదిరిగా) కెలుకుతూనే ఉంటుంది. వారి హృదయాలు పగిలి తునాతునకలై పోతే అది వేరే విషయం. అల్లాహ్ అన్నీ తెలిసినవాడు, వివేక సంపన్నుడు. -ఖురాన్ 9: 109-110**

ఆవిధంగా ఖాజీ ముంజర్ ఆ అంశానికి సంబంధించిన అనేక హదీసులను వినిపించి వాటిని వివరించారు. తన ప్రసంగంలో చక్రవర్తి పేరు తీసుకోకపోయినప్పటికిని ఆ కఠినమైన విమర్శలు ఎవరికి చేయబడుతున్నాయో మస్జిద్ లోని ప్రతి నమాజీకి  అర్థమవుతుంది.

విమర్శ అనేది మనిషికి సహజంగానే తీవ్రమైనది. అటువంటిది శుక్రవార సామూహిక ప్రార్థనలో ఎవరిమీదైన విమర్శ చేయటం జరిగిందంటే, అది మరింత అభ్యంతరకరం అవుతుంది. పైగా ఆ విమర్శ ఒక పాలితుడు తన పాలకుడు పై చేస్తున్నాడు. ఏ పాలకుడు అయిన తన పాలితుడు తనని విమర్శ చేస్తుండగా వింటే అతని అహం తీవ్రంగా దెబ్బతింటుంది. పెద్ద పెద్ద నీతిమంతులు, ధర్మాత్ములు కూడా నిగ్రహించుకోలేరు. కానీ, ఆ చక్రవర్తి ఉత్కృష్ఠ స్థాయి లో నిగ్రహించుకున్నారు. ఆ విమర్శ యొక్క ప్రభావం చక్రవర్తిపై తీవ్రంగా ఉన్నప్పటికీ ఆయన మస్జిద్లో నోరు మెదపలేదు. మౌనంగా బయటికి వచ్చేశాడు.

ఇంటికి చేరుకొని తన కుమారుడైన అల్ హకం తో 'ఈరోజు ఖాజీ ముంజర్ నా మనసుని తీవ్రంగా గాయపరిచాడు, ఇంకా ఎప్పుడు కూడా ఆయన వెనకాల శుక్రవార సామూహిక ప్రార్థనలో నేను  పాల్గొనను అని నిశ్చయించుకున్నాను' అన్నాడు. అది విని అల్ హకం ఇలా అన్నాడు: ఖాజీ ముంజర్ను ఇమాముగా కొనసాగించాల వద్ద అనేది మీ నియంత్రణలో ఉంది, ఆయన్ని ఇమాము స్థానం నుంచి తొలగించి ఈ విధమైనా అవమానం చేయని  వేరే వ్యక్తిని ఇమాముగా నియమించండి అన్నాడు. ఇది విన్న సుల్తానుకు ఆగ్రహం కలిగింది. ఆయన తన కుమారుడిని దండిస్తూ "నీవు నాశనము అవుగాక, మార్గ భ్రష్టుడైన ఒక వ్యక్తి సంతోషం కోసం ఖాజీ మంజూర్

వంటి మంచి వ్యక్తిని తొలగించటం జరుగుతుందా? ఇలా ఎన్నటికీ జరగదు అన్నాడు.

ఆయన మాటల వల్ల నా హృదయం దెబ్బతింది. అందుకే నేను ఆయన వెనకాల శుక్రవార సామూహిక ప్రార్థనలో పాల్గొనని ఒట్టు పెట్టుకున్నాను. ఆ ఒట్టుకి ఏదైన కఫ్ఫారా (ఒట్టుని భంగపరిస్తే ఇచ్చే పరిహారం) ఇచ్చే సందర్భం వస్తే బాగుంటాదని భావిస్తున్నాను. ఖాజీ ముంజర్ నా జీవితకాలమంతా, ఆయన జీవించి ఉన్నంత కాలం ప్రజలకు నమాజ్ చదివిస్తూ ఉంటారు. చక్రవర్తి అబ్దుర్రహ్మాన్ నాసిర్ చనిపోయిన తర్వాత ఆయన కుమారుడి పరిపాలనలో కూడా ఆ విధంగానే ఖాజీ ముంజర్ శుక్రవారం నమాజ్ చదివిస్తూనే ఉన్నారు.

పైన పేర్కొన్న సంఘటనలో ఎంతో పెద్ద గుణపాఠం ఉంది. ఈ సంఘటన ద్వారా మనిషిలో ఉండాల్సిన గుణాలేంటో తెలుస్తుంది. ఆ గుణాలు గనక ఒక వ్యక్తిలో ఉన్నట్లయితే అతనికి తన దైవంతో ఇస్మే ఆజం (గొప్ప పేరు)తో వేడుకోలు చేసే సద్భాగ్యం లభిస్తుంది.

ఇస్మే ఆజం (మహోన్నత పేరు)తో చేసిన వేడుకోలులో సగ భాగం ఇస్మే ఆజం ది ఉంటే మిగత సగ భాగం వెదుకునే వాడి దైవిక యోగ్యతది. ఈ దైవిక యోగ్యత అటు ఖాజీ ముంజర్ లోనూ ఇటు సుల్తాన్ అబ్దుర్రహ్మాన్ లోనూ కొద్దో గొప్పో ఉండింది. అందుకోసమే వారి గురించి ఒక గొప్ప వేడుకోలు సంఘటన చరిత్ర కెక్కింది. ఈ క్రింది సంఘటన ఈ వ్యవహారంలో కనువిప్పు కాగలదు.

## 31. వర్షం కురిసింది

సుల్తాన్ అబ్దుర్రహ్మాన్ నాసిర్ పరిపాలన కాలంలో ఒకసారి కరువు సంభవించింది. చాలా క్లిష్ట పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ నేపథ్యంలో ఖాజీ ముంజర్ వద్దకు సుల్తాన్ అబ్దుర్రహ్మాన్ తన సొంత వ్యక్తిని దూతగా పంపించి, ఇస్తిసా? (వర్షం కురిపించమని చేసే ప్రత్యేక ప్రార్థన) నమాజు చదివించి, తన కారుణ్యం

తోటి వర్షాన్ని కురిపించమని అల్లాహ్ తో వేడుకొమ్మని చెప్పడం జరిగింది. సుల్తాన్ గారు నావద్ద కు దుఆ (వేడుకోలు) చేయమనీ సందేశాన్నైతే పంపారు, మరి ఆయన ఏంచేస్తున్నారు అని ఆ దూతతో ఖాజీ అడిగారు.

దూత ఇలా అన్నాడు: మేము ఆయన్ని ఇంతగా అల్లాహ్ కు భయపడినట్టు ఇది వరకెన్నడూ చూడలేదు. ఆయన ఎంతో విస్మయానికి గురై కలత చెందుతున్నారు. ఒంటరిగానే ఉంటున్నారు. ఆయన మట్టి నేలపై సాష్టాంగ పడగా చూశాను. ఆయన కంటికి మింటికి ఏకధారగా రోధించడం చూశాను. ఆయన తన తప్పిదాలను అంగీకరిస్తూ, "ఓ దేవా! నా నుదురు నీ చేతిలో ఉంది. నా తప్పిదాల కారణంగా నీవు ప్రజలను శిక్షిస్తావా? నీవు ఎంతో కరుణామయుడివి కదా" అని అల్లాహ్ తో ఏకరువు పెడుతున్నారు.

ఇది విని ఖాజీ ముంజర్ ముఖంలో సంతృప్తి వ్యక్తం అయ్యింది. ఖాజీ ముంజర్ ఇలా అన్నారు: "వర్షాన్ని నీ వెంట తీసుకొని వెళ్ళు. ఇప్పుడు ఖచ్చితంగా వర్షం కురుస్తుంది. ఎందుకంటే, నేలను పాలించేవాడు రోధనతో ప్రార్థిస్తే, ఆకాశాలను పరిపాలించేవాడు తప్పక కరుణిస్తాడు". అతను చెప్పినట్టుగానే జరిగింది. ఆ దూత ఇంటికి చేరుకునేలోపు వర్షం కురవటం మొదలయ్యింది. అల్ కామిల్ ఫిల్ తారిక్, భాగం: 8, పే. నెం:675

కంటి కరువు దూరం చేయడం కోసమే భూమిపై కరువు వస్తుంది. జనాల హృదయాలు దైవ భీతితో కరిగిపోవాలని ఆకాశంలో మేఘాలు ఉరుమూతయాయి. నరక తాపం తలచి జనాలు తపించి పోవాలనే వేసవిలో ఎండలు మండుతాయి.

ఈ విధమైన సంఘటనలతో అస్మా ఎ హుస్నా (భగవంతుని సుందర నామాల)కు, ఇస్మే ఆజం (మహోన్నత పేరు)తో వేడుకోలుకు లోతైన సంబంధం కలిగిన వ్యవహారాలు. మనిషిలో దైవిక స్థితిని పెంపొందించే సంఘటనలు కూడా ఇవే.

ఎవరి హృదయంలో ఈ దైవిక స్థితి యొక్క ఊట ఊరుతుందో ఆ వ్యక్తికే అస్మా ఎ హుస్నాకు చెందిన పరి జ్ఞానం కలుగుతుంది. ఆ వ్యక్తి కె ఆజం (గొప్ప పేరు)తో వేడుకోలు చేసే సద్భాగ్యం లభిస్తుంది. మరియు అతని వేడుకోలు తప్పక అంగీకరించ బడుతుంది.

## 32. వ్యక్తిగత అనుభవాలు

భగవంతుని కృపచే నాకు ఇటువంటి అనుభవాలు పలుమార్లు జరిగాయి. ఉదాహరణకి 2006 వ సంవత్సరం డిసెంబర్ 30న నా టీం (సి. పి. ఎస్) లోని కొందరు సభ్యులతో పాటు న్యూ డిల్లీ లోని లోధీ గార్డెన్ కి వెళ్ళాను. ఇది మా స్పిరిచువల్ ఔటింగ్. ఆ నేపధ్యంలో నా హృదయం నుంచి ఒక వేడుకోలు వెలువడింది. నా అవగాహన రీత్యా అది ఇస్మే ఆజం (మహోన్నత పేరు)తో చేసే వేడుకోలు కి ఉదాహరణ.

మేము లోధి గార్డెన్లో ప్రవేశించాక నేను నా టీం లోని సభ్యులతో మీరు ఇక్కడ ప్రవేశించాక మీ మొదటి అనుభూతి ఏమిటని అడిగాను. సభ్యులు విభిన్న రకాలుగా తమ తమ అనుభవాలను చెప్పారు. అప్పుడు నేను ఈ అందమైన గార్డెన్లో అడుగుపెట్టాక స్వర్గాన్ని దూరం నుంచి చూస్తున్నాన అనిపించింది. ఈ అందమైన గార్డెన్ నాకు స్వర్గం యొక్క సుదూర పరిచయం అనిపించింది అన్నాను.

నేను అశ్రుపూరిత నయనాలతో "ఓ దేవా! నీవు నన్ను అసంపూర్ణ స్వర్గంలో ప్రవేశపెట్టావు. ఇప్పుడు నీవు నీ కారుణ్యంతో నన్ను సంపూర్ణ స్వర్గంలో ప్రవేశ పెట్టు. ఓ భగవంతుడా! నేను, నాతో పాటు పూర్తి మానవ చరిత్రలో స్వర్గ ప్రవేశానికి కనీస అర్హత కలిగిన వ్యక్తులే (least deserving candidates) ఎక్కువగా ఉన్నారు. స్వర్గ ప్రవేశానికి మేము పూర్తి అర్హులం కాకపోయినప్పటికి నువ్వు మమ్మల్ని స్వర్గంలో ప్రవేశ పెట్టినట్లైతే ఈ సంఘటన నీ కారుణ్య మహిమకు ఒక కొత్త వ్యక్తీకరణ

అవుతుంది. యావత్ భూమ్యాకాశాలు, దూతలు ఈ సంఘటన తిలకించి ఇలాంటీ కనీస అర్హులకు కూడా మోక్షం ప్రసాదించేంతటి, చరిత్రలోని అత్యంత అసమర్ధులను కూడా తన పరిధిలోకి తీసుకునేంతటి నీ అపార కారునణ్యాన్ని, నీ మహా కారుణ్య కడలిని వీక్షించి ఆశ్చర్యచకితులు అవుతారు" అ ని వేడుకున్నాను.

## 33. మూసా! నువ్వు అడిగిన వన్నీ నీకు ఇవ్వబడ్డాయి

దాదాపు 1962 ల నాటి మాట. ఆజమ్ ఘడ్ లోని అన్జాన్ షహీద్ అనే ప్రాంతంలో జరిగిన ధార్మిక సమావేశం (ఇజ్తెమ)లో నాకు పాల్గొనే అవకాశం లభించింది. ఈ సమావేశానికి చాలామంది పండితులు వచ్చారు. ఆ సమావేశంలో నేను ప్రసంగించాల్సి ఉందన్న విషయం నాకు ముందుగా తెలీదు. కొందరు వ్యక్తులు ఆకస్మికంగా నన్ను స్టేజ్ మీదకు తీసుకెళ్ళి నిలబెట్టారు. ఇది నాతో బలవంతంగా చెప్పిస్తున్న ప్రసంగం. నేను ప్రసంగంలో పూర్తిగా తేలిపోవటం బహుశా అదే మొదటిసారి. అంతకు ముందు నేను చాలా సార్లు ధార్మిక సమావేశాల్లో ప్రసంగించాను. కానీ ఆ ప్రసంగాలన్నీ రాత పూర్వక పత్రాల రూపంలో ఉండేవి. నాకు ముందుగానే ప్రోగ్రామ్ గురించి తెలిసేది. నేను ఒక పేపర్ మీద ప్రసంగం రాసుకొని అక్కడ చదివి వివనిపించే వాడిని.

కానీ, ఈసారి ఎలాంటి సందర్భం వచ్చిందంటే, ఏ విధమైనా ముందస్తు ప్రిపరేషన్ లేకుండా నేను తప్పక ప్రసంగించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆ సమయంలో ఆకస్మికంగా నాలో ఒక మేదో మధనం మొదలయ్యింది. దానిని మానసిక శాస్త్ర పరిభాషలో బ్రైన్ స్టోర్మింగ్ (brain storming) అంటారు. ఆ సమయంలో నాకు స్వతంత్రంగా ఎంపిక చేసకునే అవకాశం కూడా లేదు.

నేను భగవంతునిని తలుచుకొని ఏదో పిచ్చి పిచ్చి గా చెప్పుకుంటూ పోయాను. శ్రోతల ముందు ప్రసంగిస్తూ నేను మైక్ లో "ఖురాన్లో ప్రవక్తల గాథలు చారిత్రక

కథలుగా చెప్పబడలేదు. మన వర్తమాన జీవితంలో అవి సజీవ పాఠాలుగా తెలియజేయటం జరిగింది. ఈజిప్ట్ లోని దుర్మార్గ రాజు దర్బారుకు వెళ్ళి, అతని ముందు ఏకేశ్వర వాదం వైపు పిలిచే సంఘటన వాటిలో ఒకటి.

**హజరత్ మూసా గారు ఇలా పలికారు. "నా గుండె కుచించుకుపోతోంది. నా నోరు సరిగ్గా (స్వేచ్ఛగా) పెగలటం లేదు." -ఖురాన్26:13**

ఆ తర్వాత ఆయన సర్వ శక్తిమంతుడు అయిన అల్లాహ్ తో ఈ విధంగా వేడుకున్నారు.

**అప్పుడు మూసా ఇలా విన్నవించుకున్నాడు: "ఓ నా ప్రభూ! నా కోసం నా ఛాతీ (మనసు)ని విశాలమైనదిగా చేయి. నా కార్యాన్ని నా కోసం సులభతరం చేయి. ప్రజలు నా మాటను బాగా అర్థం చేసుకోగలిగేందుకు నా నాలుక ముడిని విప్పు". -ఖురాం 20: 25-28**

**నేనిలా అన్నాను:సర్వం వినేవాడు, చూసేవాడు అయిన అల్లాహ్ ను హాజరత్ మూస గారు వేడుకుననందుకు ఆ వేడుకోలు నెరుగా భగవంతుని సింహాసనం దాకా చేరుకుంది. ఆ వేడుకోలుకి సమాధానం ఈ విధంగా వచ్చింది. "మూసా! నువ్వు అడిగిన వన్నీ నీకు ఇవ్వబడ్డాయి". - ఖురాన్ 20:36**

ఆ తర్వాత అయోమయ స్థితిలో ఇలా అనుకుంటూపోయాను. ఈ సంఘటన గతంలో సంభవించింది కాదు. ఏ విధంగానైతే భగవంతుడు సజీవంగా ఉన్నాడో ఆ విధంగానే ఇది నేడు కూడా సజీవంగానే ఉంది. నేడుకూడా ఒక దాసుడు భగవంతుడిని "ఓ దేవా!నా హృదయం కుచించుకుపోతుంది, నా నోరు పెగలట్లేదు మొరపెట్టుకుంటే

అది నేరుగా సర్వం వినేవాడు, చూసేవాడైన భగవంతుని వద్దకు చేరుకుంటుంది. అక్కడి నుంచి 'ఓ నా దాసుడా, నువ్వేది కోరుకున్నావో అది నీకు ఇవ్వటం జరిగింది' అని సమాధానం వస్తుంది. నేనిల ప్రసంగిస్తూ రోధిస్తూనే ఉన్నాను. నా కన్నీళ్ళు ఆగట్లేదు,కుండపోత వర్షం మాదిరి కురుస్తూనే ఉన్నాయి. దాని తర్వాత నేను అసంకల్పితంగా మాట్లాడుతూనే ఉన్నాను.

ఈ సంఘటన నా వ్యవహారంలో ఒక బ్రేక్ త్రో (breakthrough) వంటిది. దీని తర్వాత నేను ప్రసంగ పాఠం రాసుకోవటం వదిలేశాను. ముందస్తు ప్రిపరేషన్ లేకుండా అప్పటికపుడు ప్రసంగించటం ప్రారంభించాను. ఆ తర్వాత నేను ఇండియా లోపల, ఇండియా వెలుపల కొన్ని వందల ధార్మిక సమావేశాలలో పాల్గొని సుధీర్ఘ ప్రసంగాలు ఇచ్చాను. ఇదంతా అన్జాన్ షహీద్లో నేను చేసుకున్న వేడుకోలు మహిమే.

నాకు తెలిసినంత వరకు ఆ వేడుకోలు ఇస్మే ఆజం (గొప్ప పేరు) తో చేసిన వేడుకోలే. అంతకు ముందు నేను నోట్లో నాలుక లేని మనిషిని. నా దివంగత గురువర్యులు మౌలానా ఇక్బాల్ అహ్మద్ సుహైల్ (మరణం 1955) గారు నన్ను చిన్నప్పుడు 'మీర్జా పూయ' అని పిలిచేవారు. పైన ప్రస్తావిత సంఘటన తర్వాత నేను అనేక ధార్మిక సమావేశాలలో అంతలా ప్రసంగించటానికి కారణం నేను చేస్కున్న వేడుకోలు తప్ప మరొకటి కాదు.

## 34. నీవు నా కోరకు ప్లే బ్యాక్ స్పీకర్ ఐపో

నేనొకసారి పశ్చిమ దేశానికి పయణమయ్యాను. ఆ ప్రయాణంలో నన్ను ఒక ధార్మిక సమావేశంలో ప్రసంగించటానికి పిలవటం జరిగింది. ఆ సమావేశంలో పాల్గొన్న సభ్యుల స్వభావం ఎలాంటిదో ఆహ్వానించిన వ్యక్తి నాకు తెలుపలేదు. ఈ సభికులంతా బాగా చదువుకున్న వ్యక్తులు అని మాత్రమే చెప్పాడు. వారంతా హిందుస్తాన్, పాకిస్తాన్ లకు చెందిన వారయ్యుంటారని, కాబట్టి నేను ఉర్దూలో

ప్రసంగిద్దమని  అపోహ పడ్డాను.

అది రాత్రి సమయం. నేను అక్కడికి వెళ్ళి చూసేసరికి పరిశుభ్రమైన హాల్ లో చాలా మంది కూర్చోని ఉన్నారు. వారంతా ఆంగ్లేయులని తెలుసుకున్నాను. నేను వారితో ఆంగ్లంలో ప్రసంగించాల్సి ఉంది. ఎందుకంటే వారు ఉర్దూ అర్థం చేసుకోలేరు. నా మీద పిడుగు పడినంత పనయ్యింది. ఇది వరకు నేను ఇంగ్లీష్ లో తయారు చేసుకున్న ప్రతులు చదివి వినిపించేవాడిని. ఏవైధమైన తయారీ లేకుండా నేను ఇంగ్లీషు లో ఎప్పుడు ప్రసంగించలేదు.

హాల్ తో పాటు పక్కనే ఒక రూమ్ ఉంది. నేను ఇబ్బంది పడుతూ పక్క రూమ్ లోకి వెళ్ళాను. నేను లోపలినుంచి తలుపులు వేశాను.  వజూ చేస్కొని రెండు రకాటులు సలాతుల్ హాజత్ (అవసరం తీర్చుకొనుటకు చేసే ప్రార్థన) నమాజ్ చదివాను.  ఆ తర్వాత వేడుకోలు కోసం చేతులు పైకెత్తాను. కోలాయి తెరుచుకున్నట్టు నా కన్నీరు కారిపోతుంది.

నేను రోదిస్తూ ఇలా పాలికాను. ‘‘ఓ భగవంతుడా! ఇక్కడ ఒక అత్యంత నిస్సహాయుడు అత్యంత సర్వ శక్తిమంతుని  గురించి వ్యక్తపరచాల్సి ఉంది. నీవు తలుచుకుంటే రాళ్లకు ఆదేశించి నీ మాటలను పలికించగలవు.  నీవు ఆదేశిస్తే వృక్షాలు మౌనాన్ని పటాపంచలు చేసి మనిషితో సంభాషిస్తాయి. నీవు ఆదేశిస్తే, ఏ మాటలు అయితే  మనిషి పాలకాల్సి ఉందో, అతను పాలకని ఆ  మాటలన్నీ భూమ్యాకాశాలు పలుకుతాయి.  కానీ దేవా, నీవు పెట్టిన పరీక్షా నియమం ప్రకారం నీవాలా చెయ్యవు. కాబట్టి నీ నిస్సహాయ దాసుడైన నన్ను ఇది వరకు ఎన్నడూ నీవు ఎవరికీ  సహాయం చేయనంతగా సహకరించటం వినా  మరో గత్యంతరం లేదు.

భగవంతుడా! నేను నీ సుందర నామాలన్నీ ఉటంకిస్తూ నీవు నా ప్లే బ్యాక్ స్పీకర్ (playback speekar)  అవ్వమని నేను నిన్ను వేడుకుంటున్నాను.  నీవు

చెబుతూ వెళ్ళు, నేను అదే అప్పజెబుతూ పోతాను. నీవు మౌన భాషలో నాకు చెప్పు, నేను దానిని విస్పష్ట భాషలో జనాలకి వినిపిస్తాను. ఓ దేవా! నేను ఈ సమయంలో ప్రసంగించలేకపోతే అది 'ఫరార్ మినల్ జహాఫ్' (యుద్ధమైదానంలో వీపు చూపించడం లాంటిది) అవుతుంది. నీవు నాకు సహాయం చేయకపోతే నీవు ప్రకటించబడాలి అని ఎంతగానో కోరుకుంటున్న విషయం ప్రకటించబడదు. ఇది నాకు మరో గత్యంతరంలేని, నీకు మరో ఎంపిక లేని సందర్భం. ఓ దేవా! ఇది అటు దాసుని నిస్సహాయత, దేవుని అనంత శక్తి ఏక త్రాటి మీదికి వచ్చిన సమయం. ఇక నేను వెనక్కి మరలే అవకాశమూ లేదు, నీవు నన్ను నిర్లక్ష్యం చేసే అవకాశం అంతకన్నా లేదు.

ఇలా వేడుకొని నేను హాల్ లోకి వచ్చి నాకోసం నిర్ణయించిన కుర్చీలో కూర్చున్నాను. హాల్ మొత్తం శ్రోతలతో నిండిపోయింది. అక్కడే కేవలం నేను మాత్రమే ప్రసంగించాల్సి ఉంది. నేను పిచ్చి పట్టినట్టు చెప్పటం మొదలెట్టాను. దాదాపు ఒక గంట వరకు ఇంగ్లీషులో ప్రసంగిస్తూనే ఉన్నాను. నేను పూర్తి ప్రసంగం ఏ విధమైనా ముందస్తు తయారీ లేకుండా చక చకా చెప్పుకుంటూ పోయాను. ప్రసంగం ముగిశాక ప్రశ్నలు అడగవలసిన వారు ప్రశ్నించవచ్చు అని ప్రకటించటం జరిగింది. కానీ శ్రోతలలో నుంచి ఒక్క ప్రశ్న కూడా రాలేదు. మీ ఇంగ్లీషు ప్రసంగం జనాలలో ప్రశ్నించే ధైర్యం కూడా మిగలనంతగా మంత్ర ముగ్దులను చేసిందని ఒక వ్యక్తి చెప్పాడు.

ఈ అనుభవం తర్వాత నా జీవితంలో ఊహించని రీతిలో నవ శకం మొదలైంది. ఎప్పుడైతే నేను ముందస్తు ప్రిపరేషన్ లేకుండా ఇంగ్లీషులో ప్రసంగించానో, అప్పటి వరకు ఇంగ్లీషులో సంభాషించటం, ఇంటర్వ్యూ ఇవ్వటం, ప్రసంగించటం లాంటివన్నీ నా జీవితంలో ఇది వరకు లేవు. ఇప్పుడవి నా జీవితంలో సర్వ సాధారణం అయ్యాయి. దేవుని కృపాతో ఈ రచన రాస్తున్న నాటికి (30 ఆగస్టు 2007) కూడా కొనసాగుతుంది.

## 35. ఆధునిక శైలిలో ఇస్లామిక్ లిటరేచర్

ప్రొఫెసర్ ముహమ్మద్ ముజీబ్ (మరణం 1985) జామియా మిల్లియ ఇస్లామియా విశ్వ విద్యాలయం (న్యూ ఢిల్లీ) కు చెందిన మూడు పెద్ద స్థంబాలలో ఒకరు. డాక్టర్ జాకీర్ హుస్సైన్ (మరణం 1969), డాక్టర్ అబిద్ హుస్సైన్ (మరణం 1978) లు మిగతా రెండు స్థంబాలు. ప్రొఫెసర్ ముజీబ్ చాలా గొప్ప విద్యావేత్త. ఆయనకు ఆంగ్ల భాష పై అసాధారణ పట్టు ఉండేది. ఆయన ఓరియంటలిస్ట్ (orientalists) ల పూర్తి సాహిత్యం చదివేశారు.

1970 ల నాటి మాట. నేను జామియా మిల్లియ క్యాంపస్లో ప్రొఫెసర్ ముజీబ్ ను కలిశాను. అప్పుడు ప్రొఫెసర్ అన్వర్ అలీ ఖాన్ సూజ్ (మరణం 1987) కూడా నాతో పాటు ఉన్నారు. సభాషన సమాయశంలో ప్రొఫెసర్ ముజీబ్ గారు ప్రత్యేక రీతిలో నాతో ఇలా అన్నారు. మౌల్వీ గారు,ప్రస్తుత కాలంలో ఇస్లాం కు యూధ పండితులు ప్రాతినిధ్యం వహిస్తున్నారు అన్న విషయం మీకు తెలిసిందే.

ఆయన చెబుతున్న దానికి అర్థం ఏమిటంటే, ప్రస్తుత కాలంలో ఒక నవీన రచన శైలి జనించింది. ఆ రచన శైలిలో ముస్లిం పండితలు ఇస్లామిక్ లిటరేచర్ ను తయారు చేయలేకపోయారు. అయితే విద్యావంతులైన యూద పండితులు ఈ పని చేశారు. వారు వర్తమాన నవీన శైలిలో ఇస్లాం కి సంబంధించిన విభిన్న అంశాల మీద పుస్తకాలు రాశారు. ఈ పుస్తకాలలో ఇస్లాం బోధనలను తారుమారు చేసి రాసినప్పటికిని శైలి రీత్యా అవి వర్తమాన శైలిలో రాయటం జరిగింది. అందువల్ల నేడు విద్యావంతులు ఆంగ్ల భాషలో ఇస్లాం ను అధ్యాయనం చేయాలనుకుంటే, ఆ యూధ పండితులు రాసిన పుస్తకాలనే చదువుతారు.

నేను ప్రొఫెసర్ ముజీబ్ మాటలను వింటూ ఉండిపోయాను. నేను ఆయన మాటలకు ఎటువంటి సమాధానం ఇవ్వలేదు. కానీ, ఆయన మాటలు విని నా

మనస్సులో ఒక భూకంపం వచ్చింది. నేను మౌనంగా తిరిగి వచ్చేశాను. అప్పటి నుంచి రేయింబవళ్ళు "ఓ దేవా! నీ ధర్మాన్ని వర్తమాన శైలిలో ఈ ప్రపంచం ముందు పెట్టే భాగ్యాన్ని, వర్తమాన శైలిలో ఈశాలం లిటరేచర్ తయారు చేసే అదృష్టాన్ని నాకు ప్రసాదించు" అని వేడుకోవటం మొదలెట్టాను.

నేను దాదాపుగా సంఘటనలని ఉటంకిస్తూ వేడుకోలు చేస్తాను. ఈ వ్యవహారంలోనూ నేను ఇదే విధంగా చేశాను. అసలు విషయం ఏమిటంటే, స్వతంత్రానంతరం ఉత్తర ప్రదేశ్లో జమిందారి వ్యవస్థను కూల్చే చట్టం (zamindaari abolition act) తీసుకురావటం జరిగింది. నేషనల్ గవర్నమెంట్ ప్రకారం ఈ చట్టం దున్నేవాడిదే భూమి అనే నియమం పైన ఉండేది.

నా వంశం ఉత్తర ప్రదేశ్ కు లోని ఆజం ఘడ్ కు చెందింది. మా వంశం అక్కడి పెద్ద జమిందారి వంశాల్లో ఒకటి. మా భూమి అత్యధికంగా రైతులకు కౌలుకి ఇవ్వటం జరిగింది. వారు సేద్యం చేసి కప్పం కట్టేవారు. జమిందారి వ్యవస్థను కూల్చే చట్టం ప్రకారం జమీందారులకు తమ భూమిని తీవరిగి పొందటానికి ఒకే ఒక్క అవకాశం ఉండింది. అదేమిటంటే, ఆ భూమిని దున్నుతున్న రైతు ఆ భూమి పై తన హక్కు వదులుకుంటునట్టు రాతపూర్వకంగా తెలపాలి.

మా భూమిలో ఎక్కువ శాతం రైతుల వద్దే ఉండింది. ఆ రైతులంతా హిందువులు. మా జమిందారి మేనేజరు కూడా హిందువే. అతని పేరు భావు రామ్. అతను మా కుటుంబానికి చాలా నమ్మకస్తుడైన ఉద్యోగి. మా భూమిని కౌలుకి తీసుకున్నరైతులందరు ఆ భూమిపై తమ హక్కును రాతపూర్వకంగా వదులుకోవాలని ఆయన ఒక ఉద్యమమే నడిపాడు.ఆయన రేయింబవళ్ళు కష్టపడి ఒక్కో రైతుతో రాజీనామా రాయించాడు. మా ఏ పొలం కూడా రాతపూర్వక రాజీనామా చేయకుండా మిగిలిలేదు.

ఆ కాలంలో భావురామ్ కి ఒక పిచ్చి ముదిరిపోయింది. అతను నాతో "భూస్వామ్యానికి మాయని మచ్చ వేయకు బాబు" అని అంటుండేవాడు. నేను ఈ సంఘటనను ఉటంకిస్తూ భగవంతునితో వేడుకున్నాను. నేను విలపిస్తూ ఓ భగవంతుడా, నీ ధర్మానికి ఒక మచ్చ తగులుతుంది. నేటి ఆధునిక మేధస్సులను అడ్రెస్ చేసే శైలిలో నీ ధర్మం కనిపించడం లేదు. నీ ధర్మం పై పడ్డ ఈ మచ్చను తొలగించే, వర్తమాన శైలిలో ఇస్లాంను వ్యక్త పరిచే సద్భాగ్యం నాకు ప్రసాదించు అని తల్లాడిల్లి పోతున్న హృదయంతో, అశ్రు నాయనాలతో వేడుకుంటూ రాత్రింబవళు ళ్ళ ఆ పనిలో నిమఘ్నమయ్యేవాడిని.

ఆ కాలంలో నా తపన ఎంతగా ఉండేదంటే, ఒకసారి నేను డిల్లీ పబ్లిక్ లైబ్రరీ కి వెళ్ళాను. అక్కడి రెఫరేన్స్ సెక్షన్ కి వెళ్ళి రిఫరెన్స్ పుస్తకాలను చదవటం మొదలెట్టాను. ఆ సమయంలో న పరవశత్వం ఎంతల ఉందంటే, పక్కనే ఉన్న కుర్చీ మీద కూడా కూర్చోలేకపోయాను. నేను అలమారిముందు నుంచొని ఒక్కో పుస్తకాన్ని తెరచి తెరచి చదువుతున్నాను. అది నికర్సయిన చలికాలం. నాకు జలుబు చేసి రెన్డు నెలలపాటు మంచం పట్టాను.

నేడు నేను ఈ పంక్తులు రాస్తున్నాను. దేవుని దయ వలన నేను ఇస్లాంలోని దాదాపు ప్రతి అంశం మీద ఎన్ని పుస్తకాలు రాశనంటే, అవి ఒక విద్యావంతునికి వర్తమాన శైలిలో ఇస్లాం గురించి అత్యంత ప్రభావంతమైన పరిచయం చేయగలవని నేను చెప్పగలను. ప్రాక్ పశ్చిమాల్లోని విద్యావేత్తలు ఈ వాస్తవాన్ని అంగీకరించారు.

లోకులపై ఈ ప్రభావం ఎంతగా ఉందంటే ప్రపంచంలోని నలుమూలల నుండి విద్యావంతులు నా లిటరేచర్ ను వ్యాపింప జేయడం కోసం తమ జీవితాలను అర్పిస్తున్నారు. అమెరికా లో స్థిర పడిన కొందరు విద్యావంతులైన ముస్లింలు తమ వ్యక్తిగత ఆసక్తి మేరకు నా రచనాలన్నింటిని నా మాస పత్రిక అయిన అర్- రిసాలని ఇంటర్నెట్ వెబ్సైట్లలో అప్లోడ్ చేశారు. ఇపుడు ప్రపంచంలోని ఏ మూలాన ఉన్న ఏ

వ్యక్తి అయిన నా రచనలను ఉర్దూ మరియు ఆంగ్ల భాషలలొ చదవగలడు.

ఇదే విధంగా ఈజిప్ట్ దేశంలోని కొందరు అరబ్బులు నా పుస్తకాలను ఇంటర్నెట్ లో అందుబాటులోకి తెచ్చారు. దేవుడు తలిస్తే, ఇంటర్నెట్ సహాయం ద్వారా ప్రతి చోట నా అరబీ పుస్తకాలు కూడా చదవటం జరుగుతుంది. ఇది కాకుండా, ఇండియాలోని ఒక పూర్తి బృందం ఈ పని కోసం తనని తాను అంకితం చేసుకుంది. ఆ విదంగా ఈ పని నేడు విశ్వ వ్యాప్తం అవుతుంది. అదేవిధంగా కొందరు విద్యావంతులు నా లిటరేచసర్కు ఎంతటి ప్రాధాన్యత ఇస్తున్నారంటే, తమ వ్యక్తిగత ఆసక్తి మేరకు ఉర్దూ మరియు ఆంగ్ల భాషలలొ న ప్రసంగలను టీవి ప్రోగ్రాములలో చేర్చారు.

'వర్తమాన శైలి లో ఇస్లాం సాహిత్యం' ఉనికిలోకి రావటం నిస్సందేహంగా ఒక అసాధారణ సంఘటన. నా వంటి ఒక నిస్సహాయుడు, సాధారణ మనిషి ద్వారా ఇది సంభవించింది. ఈ సంఘటన కు కారణం నా తపించిపోతున్న హృదయం నుంచి వెలువడిన ఇస్మే ఆజం (మహోన్నత పేరు)తో చేసిన వేడుకోలు తప్ప మరొకటి కాజలాడు. నా వేడుకోలును భగవంతుడు అంగీకరించాడు. ఆ విధంగా నావంటి వ్యక్తి ఊహించటానికి కూడా సాధ్యపడని ఇస్లాం యొక్క ఆధునిక పరిచయం చేసే సంఘటన ఉనికిలోకి వచ్చింది.

## 36. ఒక సంఘటన

ఇది 24 అక్టోబర్ 2006 కు చెందిన సంఘటన. అది పండుగ రోజు. నేను నా కుటుంబీకులతో పాటు పండుగ నమాజ్ చేయటం కోసం న్యూ డిల్లీ లోని ఒక మస్జిద్ కు వెళ్ళాను. అక్కడ మసజీదలోని ఒక మూలలో నేను ఒంటరిగా కూర్చున్నాను. నేను పదే పదే ఏడుస్తున్నాను. చంచలమైన మనసుతో హృదయ బాషతో వేడుకోలు చేస్తున్నాను. నన్ను ఆ స్థితిలో మౌలానా ముహమ్మద్ జిక్వాన్ నద్వీ చూశారు. ఆ

తర్వాత ఆయన మీ వ్యవహారం ఏమిటి అని అడిగారు. “ఈదుల్ ఫిత్ర్ రోజు నమాజ్ కోసం బయలుదేరే విశ్వాసుల గురిచి ప్రస్తావించబడిన  ఒక హదీస్ గుర్తొచ్చింది. ఆ హదీస్  ఇలా ఉంది.

> **వారి పండగ రోజు వచ్చినపుడు. అనగా ఈదుల్ ఫిత్ర్ రోజు దైవ దూతల ముందు అల్లాహ్ తన దాసుల గురించి గర్విస్తాడు.  దూతలతో ఇలా అంటాడు: ఓ నా  దూతలారా! తన విధిని పూర్తి చేసిన వ్యక్తి ప్రతిఫలం ఏమిటి? దూతలు ఇలా సమాధానం  ఇచ్చారు: ఓ మా దైవమా! అతని కర్మలకు పూర్తి సత్ఫలితం ఇవ్వటం జరుగుతుంది. అప్పుడు దేవుడు ఓ నా దూతలారా, నా దాసులు, దాసీమణులు తమ పై విధి చేసినక్రియను నెరవేర్చి నన్ను వేడుకుంటున్నారు. నా గౌరవ ప్రతిష్టాల సాక్షిగా, నా కారుణ్యం, నా కీర్తి, నా ఉన్నత స్థాయి ల సాక్షిగా నేను వారి మొరలను  తప్పక వింటాను. దేవుడు ఇంకా ఇలా అంటాడు. మీరు మరలి వెళ్ళండి, నేను మిమ్మల్ని క్షమించేశాను. మీ పాపాలను (వజఅశ్రీ ఽవవఎం) పుణ్యాలు (స్త్రశీశీఽ ఽవవఎం)గా మార్చేసాను. అక్కడి నుంచి ఆ జనాలు తమ పాప మన్నింపు జరిగిన స్థితిలో తిరిగి వెళతారు.       -మిష్కాత్: 2096**

నేటి సందర్భంగా నాకు ఆ హదీస్ గుర్తొచ్చింది. ఈరోజు దేవుడు జనాలకు గొప్ప గొప్ప బాహుమానాలు ప్రసాదిస్తున్నాడు అన్ ఆలోచనతో నా హృదయం చంచలం అయ్యింది. కానీ ఆ బాహుమానాలు సదాచారణలు చేసిన వారికి మాత్రమే లభిస్తుంది. నా వద్దేమో ఏవిధమైన సాధాచారణ లేదు.

మళ్ళీ నాకు సర్ సయ్యద్ అహ్మద్ ఖాన్ (మరణం 1898)కు సంబంధించిన ఒక సంఘటన గుర్తొచ్చింది. ఆయన తన మోహమ్మదీయన్ కాలేజ్ (ప్రస్తుత అలీఘడ్ యూనివర్సిటి) చందా కోసం ఒక ముస్లిం నవాబ్ వద్దకు వెళ్లారు. సర్ సయ్యద్ గారి కొన్ని  భావాల పట్ల నవాబు గారు ఆగ్రహం కలిగిఉన్నారు. ఆయన సర్ సయ్యద్ ను కలవటానికి నిరాకరించారు. కానీ సర్ సయ్యద్ నిరాశ చెందలేదు. నవాబు గారు

సాయంత్రం పూట తన గుర్రంపై విహరించటానికి బయటికి వస్తారనే విషయం సర్ సయ్యద్ గారికి తెలుసు. ఆ సమయంలో ఆయన బంగ్లా ముందు కొందరు బిచ్చగాళ్ళు కూర్చుంటారు. నవాబు గారు వారందరికీ ఏదో ఒకటి ఇస్తూ వెళ్లిపోతారు.

సర్ సయ్యద్ సాయంత్రం పూట అక్కడికి చేరుకొని బిచ్చగాళ్ల పంక్తిలో తన టోపీని అడుక్కునే బొచ్చెలా పెట్టుకున్నారు. నవాబు గారు యదావిధిగా గుర్రం బండి పై బయలు దేరారు. బిచ్చగాళ్ల పంక్తిలో ఉన్న సర్ సయ్యద్ ను నవాబు గారు చూసి ఆశ్చర్యపోయి, సయ్యద్ మీరేంటి ఇక్కడ అన్నారు. సర్ సయ్యద్ ఇలా జవాబిచ్చారు. " నవాబు గారు, మీరు నాకు చందా ఇవ్వకపోతే బిక్ష అయిన వేయగలరు. ఈ మాట నవాబు గారి పై ఎంతో ప్రభావం వేసింది. ఆయన తన బండి మీది నుంచి దిగి సర్ సయ్యద్ గారిని తన బంగ్లా లోకి పిలుచుకెళ్లారు. వారిని గౌరవంతో కూర్చోబెట్టి కాలేజీకి చాలా మొత్తంలో చందా ఇచ్చారు.

నేనీ సంఘటనని తీసుకొని "ఓ దేవా! నేను నా ఆచారణాల పరంగా సత్ఫలితం పొందే అర్హుడిని కాకపోయినప్పటికి కనీసం బిక్ష రూపంలో అయిన నీ బాహుమానాలు నాకు ప్రసాదించు. ఎందుకంటే నీవు ఖురాన్లో సదాచారుడైన వ్యక్తి మాదిరి అర్థించేవానికి కూడా ప్రసాదించటం జరుగుతుందని తెలియజేశావు. ఒకవేళ నీవు మనిషి నుండి సదాచారునితో బాటు యాచకునికి కూడా దానం చేయాల్సిందిగా కోరుకుంటే, నిస్సందేహంగా నీవు కూడా నాతో ఆ విధంగానే వ్యవహరిస్తావని నా నమ్మకం.

ఇది కూడా ఇస్మే ఆజం (మహోన్నత పేరు)తో చేసే వేడుకోలుకి ఒక ఉదాహరణ అని నేను అనుకుంటున్నాను. భగవంతుని ప్రత్యేక కారుణ్యంతో ఇది నకు లభించింది. నా అనుభవం రీత్యా ఇస్మే ఆజం (మహోన్నత పేరు)తో చేసే వేడుకోలు అంటే బట్టీ పట్టిన పదాలను వల్లించటమూ కాదు, స్వయంగా మనిషి ముందుగానే ఊహించి ఈ విధంగా వేడుకొనులేడు. ఈ విధమైన వేడుకోలు నేరుగా

భగవంతుని అనుగ్రహం తో అవుతుంది. వాతావరణ నిపుణులు భవిష్యత్ ప్రకటన చేయకుండానే జ్వాలాముఖి పర్వతం బద్దలైనట్టు వేడుకోలు ఉన్నట్టుండి మనిషి హృదయం నుంచి ఉబికి వస్తుంది.

**సమాప్తం**

# MAULANA WAHIDUDDIN KHAN
## English Books Free Download

**CPS INTERNATIONAL**

Presenting Islam Relevant to the Modern Age

WEBSITE: **WWW.CPSGLOBAL.ORG**

CONTACT US AT: **INFO@GLOBAL.ORG**


## DISCOVER GOD

By Contemplating on His Creation

NAME OF BOOK

1. DISCOVERING GOD
2. REALIZATION OF GOD
3. ATTRIBUTED OF GOD
4. MAN AND GOD
5. REMEMBRANCE OF GOD
6. IN SEARCH OF GOD
7. GOD-ORIENTED LIFE
8. THE CONCEPT OF GOD
9. THE WAY TO FIND GOD

## RELIGION AND SCIENCE

Rational Interpretation of Religion

NAME OF BOOK

1. GOD ARISES
2. RELIGION AND SCIENCE
3. ISLAM: THE VOICEOF HUMAN NATURE
4. ISLAM AS IT IS
5. THE VISION OF ISLAM
6. DISCOVER ISLAM

## SEARCH FOR TRUTH

Creation Plan of God

NAME OF BOOK

1. THE PURPOSE OF CREATION
2. REFLECTIONS OF LIFE AND DEATH
3. THE FINAL JOURNEY
4. LIFE, DEATH AND BEYOND
5. SEARCH FOR TRUTH
6. MAN KNOW THYSELF
7. THE REALITY OF LIFE
8. THE PURPOSE OF LIFE
9. THE CREATION PLAN OF GOD
10. GOD AND LIFE HEREAFTER

## ISLAMIC SPIRITUALITY

Developing a Paradisiacal Personality

NAME OF BOOK

1. TAZKIYAH:PURIFICATION OF THE SOUL
2. LEADING A SPIRITUAL LIFE
3. SPIRITUALITY IN ISLAM

## WISDOM OF LIFE

Living in Hope and Positivity

NAME OF BOOK

1. LIVING IN HOPE: OPPORTUNITIES AMIDST PROBLEMS
2. THE SECRET OF SUCCESS
3. THE MORAL VISION

## THE QURAN

God's Preserved Guidebook for Man

NAME OF BOOK

1. THE QURAN TRANSLATION ( IN 30 LNG)
2. QURAN COMMENTARY
3. DISCOVERING THE QURAN
4. THE QURAN: AN ABIDING WONDER
5. THE QURAN FOR ALL HUMANITY
6. QURANIC WISDOM
7. QURAN POCKET GUIDE
8. THE GOOD LIFE
9. A TREASURY OF THE QURAN

## APPLICATION OF PROPHETIC MODEL

Guidance for All Mankind

NAME OF BOOK

1. 100 PRINCIPLES FORPURPOSEFUL LIVING
2. MUHAMMAD: A PROPHET FOR ALL HUMANITY
3. THE PROPHET MUHAMMAD: A SIMPLE GUIDE TO HIS LIFE
4. AN ISLAMIC TREASURY OF VIRTUES
5. MUHAMMAD:THE IDEAL CHARACTER
6. WORDS OFTHE PROPHET MUHAMMAD
7. THE PROPHET MUHAMMADPOCKET GUIDE

## REDISCOVER ISLAM

**Differentiate between Islam and Muslims**

NAME OF BOOK

1. ISLAM REDISCOVERED
2. WHAT IS ISLAM?
3. A SIMPLE INTRODUCTION TO ISLAM
4. INTRODUCING ISLAM
5. PRINCIPLES OF ISLAM
6. THE TEACHINGS OF ISLAM
7. ISLAM AND SULTAN
8. THE MAN ISLAM BUILDS
9. SPIRIT OF RAMADAN
10. RAMADAN:A MONTH OF PURIFICATION

## ISLAM AND THE MODERN AGE

Interpretation of Islam in Contemporary Style

NAME OF BOOK

1. THE ROLE OF ULAMA INTHE MODERN AGE
2. ISLAM: THE CREATOROF THE
3. THE SEEKER'S GUIDE
4. SIMPLE WISDOM
5. ISLAM AND THE MODERN MAN
6. ISLAM IN HISTORY
7. THE REVOLUTIONARY ROLE OF ISLAM
8. ISLAM STANDS THE TEST OF HISTORY
9. THE SHARIAH AND ITS APPLICATION

## TRUE FACE OF ISLAM

Religion of Peace

NAME OF BOOK

1. THE CONCEPT OF JIHAD IN ISLAM
2. THE POLITICALNTERPRETATION
3. THE TRUE JIHAD
4. ISLAM AND HUMAN WELFARE
5. TABLIGH MOVEMENT
6. ISLAM POCKET GUIDE
7. ISLAMIC FUNDAMENTALISM

## WOMEN IN ISLAM

Builders of Humanity

NAME OF BOOK

1. WOMAN BETWEEN ISLAM AND WESTERN SOCIETY
2. WOMAN BETWEEN ISLAM AND
3. THE SECRET OF ASUCCESSFUL FAMILY LIFE
4. POLYGAMY AND ISLAM
5. CONCERNING DIVORCE
6. HIJAB IN ISLAM

## PEACE IN ISLAM

Peace for the Sake of Peace

NAME OF BOOK

1. THE IDEOLOGY OF PEACE
2. ISLAM AND PEACE
3. ISLAM AND WORLD PEACE
4. THE DAWN OVER KASHMIR
5. PEACE IN KASHMIR
6. HOW TO ESTABLISH PEACE IN THE HOLY LAND
7. THE AGE OF PEACE
8. NON-VIOLENCE AND ISLAM
9. MANIFESTO OF PEACE

## INTERFAITH DIALOGUE

For Mutual Learning and Peace-Building

NAME OF BOOK

1. NON-VIOLENCE AND PEACE-BUILDING
I IN ISLAM
2. MANIFESTO OF PEACE
3. UNIFORM CIVIL CODE

## THE ALARM OF DOOMSDAY

The Beginning of the End of Human History

NAME OF BOOK

1. INTERPRETATION OF HUMAN HISTORY
2. PARADISE: THE FINAL PHASE OF THE
3. GLOBAL WARMING: THE DIVINE WARNING OF DOOMSDAY

## CALL TO GOD

Conveying the Divine Message to All

NAME OF BOOK

1. THE CALL OF THE QURAN
2. RE-PLANNING OF THE ISLAMIC
3. THE PROPHETIC ROLE OF NOAH
4. DAWAH MADE SIMPLE
5. DAWAH: THE MISSION OF
6. CALLING PEOPLE TO GOD
7. ISLAMIC ACTIVISM
8. THE GARDEN OF PARADISE
9. THE ROAD TO PARADISE

## ISLAM

God-Centred Religion

NAME OF BOOK

1. DOES GOD EXIST?
2. THE DISCOVERY OF GOD
3. MAN DOES NOT STAND ALONE
4. MAN AND GOD
5. DOES THE WORLD OF THE HEREAFTER
6. THE DESTINATION OF MAN
7. THE IDEOLOGY OF LIFE
8. THE CREATION PLAN OF GOD

## ISLAM

God-Centred Religion

NAME OF BOOK

1. GOD-ORIENTED LIFE
2. THE IDEOLOGY OF PEACE
3. THE ROOT CAUSE OF TERRORISM
4. PEACE IN ISLAM
5. PEACE IN THE QURAN
6. THE IDEOLOGY OF SPIRITUALITY
7. TAZKIYAH: PURIFICATION OF THE SOUL
8. KASHMIR: AN INTRODUCTION TO PARADISE

## ISLAM

God-Centred Religion

NAME OF BOOK

1. GLOBAL WARMING OR DIVINE
2. THE CRISIS OF MUSLIMS
3. ABOUT THE QURAN
4. ABOUT THE HADITH
5. THE SPIRIT OF SALAT
6. RAMADAN: THE MONTH OF FASTING
7. ZAKAT: THE PRESCRIBED CHARITY
8. HAJJ:THE PILGRIMAGE TO MAKKAH

## LIST OF ENGLISH LEAFLETS

1. About the Hadith
2. About the Quran
3. Does God Exist?
4. Does the World of the Hereafter Exist?
5. Global Warming or Divine Warning
6. God-Oriented Life
7. Hajj: The Pilgrimage to Makkah
8. Kashmir: An Introduction to Paradise
9. Man and God
10. Man Does Not Stand Alone
11. Peace in Islam
12. Peace in the Quran
13. Ramadan: The Month of Fasting
14. Tazkiyah: Purification of the Soul
15. The Creation Plan of God
16. The Crisis of Muslims
17. The Destination of Man
18. The Discovery of God
19. The Ideology of Life
20. The Ideology of Peace
21. The Ideology of Spirituality
22. The Root Cause of Terrorism and Its Solution
23. The Spirit of Salat
24. Zakat: The Prescribed Charity

ఉత్తమ పేర్లు (అస్మా ఎ హుస్నా) అంటే, ఉత్తమ గుణగణాలు (సిఫాత్ ఎ హుస్నా) అని అర్థం. కానీ, ఉత్తమ పేర్లు స్వయంగా భగవంతుని సంపూర్ణ పరిచయం కావు. అవి మనిషి సంగ్రహణ ప్రకారం దేవుని గురించి పరిచయం చేసేవి. వాస్తవానికి ఉత్తమ పేర్లు జికర్ (భగవంతుని స్మరణ) మరియు దుఆ (వేడుకోలు) గురించి మనిషికి పాయింట్ ఆఫ్ రిఫరెన్స్ అందిస్తాయి. ఉదాహరణకు ఒక మనిషికి జీవనోపాధి అవసరం అయిందనుకోండి అతను దేవునితో "ఓ ఉపాధి ప్రదాత! నీవు నాకు ఉపాధిని ప్రసాదించు" అని, ఒక వ్యక్తి నిస్సహాయంగా భావిస్తే అతను "ఓ నిజమైన సర్వశక్తిమంతుడా! నా నిస్సహాయతను పరిహరించు" అని వేడుకోగలుగుతాడు.

Goodword

www.goodwordbooks.com
www.cpsglobal.org